

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

శనివారం 3-10-2026 పేజీలు : 16


## అన్ని దానాల్లోకెల్లా అన్నదానమే మహాదానం

- సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ ముందే
- తెలంగాణ రక్షణ సేన గజ్వేల్ ఇంచార్జి కొట్టాల యాదగిరి



4 పేజీలో...

# వర్క్ ఫ్రమ్ హోమ్ పేరుతో సైబర్ మోసం



మేడ్చల్ జిల్లా, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఇంటి నుంచే ఉద్యోగం అంటూ నమ్మించి ఓ యువతిని సైబర్ నేరగాళ్లు నిలువునా ముంచారు. ఈ ఘటన మేడిపల్లి పోలీస్? స్టేషన్? పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్? ఉదయ్?నగర్?కు చెందిన కొమ్మిడి నిరీష(25) ఇన్స్టాగ్రామ్‌లో వచ్చిన వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రకటనను చూసి క్లిక్ చేయగా వాట్సాప్ ద్వారా గుర్తుతెలియని వ్యక్తులు సంప్రదించారు. అనంతరం టెలిగ్రామ్‌లో 'అడ్వాన్స్ డైలీ టాస్క్' గ్రూపులో చేర్చారు. రెస్టారెంట్ రేటింగ్, ట్రేడింగ్ టాస్కుల పేరుతో తొలుత రూ.3 వేలు చెల్లించగా రూ.3,900 తిరిగి పంపి నమ్మకం కలిగించారు. ఆ తర్వాత రూ.10 వేలు, రూ.30 వేలు గుంజారు. పొరపాటు జరిగిందంటూ 'రిపేర్ ఆప్షన్' పేరుతో రూ.50 వేలు వసూలు చేశారు. మరో రూ.లక్ష చెల్లించాలని ఒత్తిడి చేయడంతో బాధితురాలు సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేయగా రూ.58,373ను హోల్డ్?లో పెట్టారు. అనంతరం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### కార్మిక వాడల్లో
## పేరుకుపోయిన చెత్త
### - చెత్త తరలించడంలో జాప్యం



మందమర్రి, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర) : పరిసరాల పరిశుభ్రత మాటల్లోనే తప్ప..చేతల్లో లేదనేది స్పష్టంగా కనిపిస్తుంది. కార్మిక వాడల్లో పేరుకుపోయిన చెత్తను ఒప్పంద కార్మికులతో తరలించాల్సిన సివిల్(సివిక్) విభాగం కార్మిక వాడల శుభ్రతను మరుస్తుంది. గత రెండు రోజులుగా 15 పేజీలో...

## పార్కు స్థలాన్ని కాపాడాలి!

- సాయి లక్ష్మీ లేఅవుట్‌లో 2,000 గజాల ఓపెన్ స్పేస్ పరిరక్షణకు జేఏసీ డిమాండ్
- నిర్మాణ పనులు నిలిపివేసి.. స్థలాన్ని సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని విజ్ఞప్తి
- గాంధీ జయంతి సందర్భంగా వినతిపత్రం.. చర్యలు లేకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరిక

6 పేజీలో...

## వెల్దండలో వరుస చోరీలు కలకలం

18లో

## శరవేగంగా
### కళ్యాణ మండప నిర్మాణ పనులు

ముధోల్ : అక్టోబర్ 02 : విజన్ ఆంధ్ర. ఎడ్ బిడ్ :రెడ్డి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కళ్యాణ మండప నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఆగస్టులో భూమిపూజ నిర్వహించిన అనంతరం సుమారు రెండు నెలల్లోనే నిర్మాణ పనులు 70 శాతం పూర్తయ్యాయి. మండపం అందుబాటులోకి వస్తే గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వివాహాలు, ఇతర శుభకార్యాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా ఉ ంటుందని పలువురు పేర్కొన్నారు.

# రూ.2.47 కోట్ల

## విలువైన ప్రభుత్వ ధాన్యం స్వాహా
### – ఐదుగురిపై కేసు నమోదు



తొర్రూర్ డివిజన్ మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 02(విజన్ ఆంధ్ర ):తొర్రూరు మండలం మటేడు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్లులో ప్రభుత్వ ధాన్యం నిల్వలపై విజిలెన్స్, సివిల్ సప్లయ్స్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. భౌతిక తనిఖీలో 2022-23 సం.కి సంబంధించిన రికార్డుల ప్రకారం మిల్లులో ఉ ండాల్సిన 1,011.880 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం అందుబాటులో లేదని నిర్ధారించారు. దీని విలువ లిరూ.2,47,09,098/-గా తేలింది.

ఈ మేరకు టీజీఎస్‌సీఎస్‌సీఎల్ జిల్లా మేనేజర్ ఫిర్యాదు చేయగా, శ్రీ వెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్లు ప్రొప్రైటర్ బొల్లం వెంకన్నతో పాటు బాగా స్వాములు ఐనా బొల్లం కొమురెల్లి, మహంకాళి రమేష్, తాటికొండ వెంకన్న, ఎక్కటి కృష్ణారెడ్డిలపై కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తొర్రూరు ఖుస్రా కృష్ణ కిశోర్ తెలిపారు. ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగానికి సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు.

### ధర్మారం గ్రామంలో
## హర్ ఘర్ జల్
### - జల్ అర్పణ్ దివస్ కార్యక్రమం

జన్నారం, సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర) : ధర్మారం గ్రామంలో హర్ ఘర్ జల్ – జల్ అర్పణ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

2 పేజీలో...



# ముధోల్‌లో బ్యాక్వర్డ్ కమిటీ భవనానికి భూమిపూజ



ముధోల్ : అక్టోబర్ 02 : విజన్ ఆంధ్ర :ముధోల్ మండల కేంద్రంలో బ్యాక్వర్డ్ కమిటీ భవన నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్యాక్వర్డ్ కమిటీ భవనం నిర్మాణం పూర్తయితే సంబంధిత వర్గాలకు కార్యాలయ పరమైన సేవలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలు సులభంగా అందేలా మౌలిక వసతులను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండల అభివృద్ధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు, సంబంధిత వర్గాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## "అత్యవసర పరిస్థితుల్లో అండగా ఉంటాం"



మందమర్రి, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర) : అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాలకు ఆర్య వైశ్య సంఘం,యువజన విభాగం అండగా ఉంటుందని ఆ సంఘం సభ్యులు కొలిపాక రామకృష్ణ తెలిపారు. శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా స్థానిక సూపర్ బజార్ ఆర్యవైశ్య సంఘం స్థలంలో పేద కుటుంబాలకు చెందిన వయో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సుమారు 30 మందికి దుప్పట్లు,బ్రెడ్ పంపిణీ చేసినట్లు చెప్పారు. మానవత్వంతో స్పందిస్తూ ప్రతి పేద కుటుంబాన్ని అందుకోవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు,శ్రీనివాస్,గోపాల్, భీమయ్య,రాకేష్, భాస్కర్,రాజేష్, సందీప్,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామంలో హర్ ఘర్ జల్ – జల్ అర్పణ్ దివస్ కార్యక్రమం

జన్నారం, సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర) : ధర్మారం గ్రామంలో హర్ ఘర్ జల్ – జల్ అర్పణ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జన్నారం మండలంలోని ధర్మారం గ్రామంలో శుక్రవారం రోజు న జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ జల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా నీటి ప్రాముఖ్యత, నీటి సంరక్షణ అదేవిధం గా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందుబా టు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి వనరులను సురక్షించడం ద్వారా భవిష్యత్ తరా లకు నీటి కొరత ఉండదని సూచించారు. అనంత రం జల్ బంధన్, జల్ సంకల్ప్, జల్ వాక్, జ ల్ అర్పణ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారా యణ, గ్రామ సర్పంచ్ ఆత్రం గోదావరి, మిషన్ భగీ రథ ఏఈఈ నందన వర్మ, పంచాయతీ కార్యదర్శి సర్వ జలంధర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# రేగొండ బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..

భూపాలపల్లి రేగొండ అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర) : రేగొండ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ రేగొండ టౌన్ అధ్యక్షులు పోలేపాక బిక్షపతి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారత దేశ ప్రజలందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొలిపాక బిక్షపతి మాట్లాడుతూ మహాత్మా గాంధీ అసలు పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ, ఆయన 1869 అక్టోబర్ 2న గుజరాత్ రాష్ట్రంలోని పోరుబందర్ లో జన్మించారు. న్యాయవాద వృత్తిలో భాగంగా దక్షిణాఫ్రికాకు వెల్లిన గాంధీజీ అక్కడ జాతి వివక్షతను ఎదుర్కొన్నారని రైలులో ప్రయాణిస్తున్న సమయంలో నల్ల జాతీయుడు అనే కారణంతో అవమానించి రైలు దించి పంపించారని గుర్తు చేశారు ఈ సంఘటన ఆయనలో పోరాట స్ఫూర్తిని రగిలించి అక్కడి భారతీయుల 1869హక్కుల కోసం సత్యాగ్రహ ఉద్యమానికి నాంది పలికిందని వివరించారు. సత్యం అహింస అనే మార్గాలను ఆయుధాలుగా చేసుకొని భారతదేశ స్వతంత్ర సాధనలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ 1948 జనవరి 3శీన నాథూరామ్ గాడ్సే



చేతిలో హత్యకు గురయ్యారని తెలిపారు. భారతీయుల హృదయాల్లో ఎప్పటికీ జాతిపితగా మహాత్ముడిగా చిరస్థాయిగా నిలిచిపోతారని బిక్షపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేగొండ పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, తెలంగాణ ఉద్యమకర్త జిల్లా నాయకులు గుర్రాల సుమన్ రెడ్డి,సీనియర్ నాయకులు గోగుల చంద్రకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దుంపేటి పోచాలు, తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో మిల్లర్లు కొనుగోలు చేసిన వడ్ల నిలువు దోపిడీపై చర్యలు తీసుకోవాలి

### బిజెపి కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 2 : 2026 ఏప్రిల్ మరియు మే నెలలోయాసంగిలో ప్రభుత్వం కొనుగోలులో రైతులను ఒక ట్రాక్టర్ కి 5 బస్తాల నుండి పది బస్తాలు కటింగ్ చేసి నిలువు దోపిడీ చేసిన మిల్లర్లపై వెంటనే విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో గ్రామాల వారిగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బిజెపి కిసాన్ సంఘ్ డివిజన్ ఇన్చార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులను ప్రభుత్వ యాసంగి వడ్ల కొనుగోలుపై పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులైన ప్రభుత్వ అధికారులపై మరియు మిల్లులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర పౌరసరఫరాల అధికారి మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు ఫిర్యా దు చేసినట్లు పేర్కొన్నారు. 2024 సంవత్సరము కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులు బిల్లింగ్ చేయకుండా పక్క రాష్ట్రాలకు అమ్ముకొన్న దానిపై విచారణ జరిపించాలని అప్పుడు 19 మార్చ్ 2024 విజిలెన్స్ ఎస్పి మరియు పౌరసరఫరాల జిల్లా అధికారి వచ్చి కూడా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని,దానిపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. హుస్నాబాద్ లో ప్రభుత్వము రైతులకు కనీసం మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వ కొనుగోలు జరిపేందుకు ఐకెపి మరియు సొసైటీ కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వడ్లు కొనుగోలు చేయడం జరుగుతుందని,కానీ రైతులకు ఐకెపి మరియు సొసైటీ కేంద్రాల్లోనే ఎంతయితే కొనుగోలు చేసినారో అంత చిట్టి ఇవ్వకుండా మిల్లర్లు మరియు రెవెన్యూ శాఖ మరియు ఐకెపి సొసైటీ కేంద్రాల అధికారులు కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేస్తూ కొనుగోలు సెంటర్లోని రైతులకు కాంటాలు ఎంత అయితే పెట్టుకున్నారో అంతా చిట్టి వేయకుండా రైస్ మిల్లర్లతో మాట్లాడుకోవాలని నింపిన ట్రాక్టర్లతో రైతులను పంపిస్తే తాలు మరియు నూకల పేరుతో పచ్చిగా ఉన్నాయని దాదాపు ఒక ట్రాక్టర్ కి ఐదు బస్తాల నుండి పది బస్తాల వరకు గత 2026 యాసంగి వదలను మిల్లర్లు కటింగ్ చేస్తున్నా కూడా ఏమాత్రం కూడా రెవెన్యూ గాని పౌరసరఫరాల అధికారులు గాని పట్టించుకోలేదు అలాగే వారే మిల్లలతో మాట్లాడుకోమని మిల్లర్లు గ్రామాల వారిగా ప్రభుత్వ కొనుగోళ్ల యందు అవినీతి చేస్తున్నా కూడా పట్టించుకోకపోవడంతో రైతులు నిలువు దోపిడీకి గురి కావడం జరిగింది. దీనిపై జిల్లా కలెక్టర్ మరియు పౌరసరఫరాల జిల్లా అధికారికి రాష్ట్ర మంత్రులకు ఫిర్యాదు చేసినా కూడా ఇప్పటివరకు మిల్లర్లపై చర్యలు తీసుకోలేదాన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు హుస్నాబాద్ మిల్లర్లపై దాడి చేసి గతంలో పక్కదారి పట్టించినటువంటి మిల్లింగ్ బియ్యం పై అలాగే గత యాసంగిలో కొనుగోలు చేసిన వడ్లు ఒక్కొక్క రైతు నుండి గ్రామాల వారీగా ఎంక్వయిరీ చేయించి అవినీతికి పాల్పడ్డ వారిపై కఠిన చర్య తీసుకోవాలన్నారు. మళ్లీ అధికారులకు మంత్రులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి

### పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

### రోజువారీ వేతనం రూ.800కు పెంచాలి: వ్యవసాయ కార్మిక సంఘం

భీమదేవరపల్లి, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భీమదేవరపల్లి మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ.. వి.బి.జి. రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలో కొనసాగించాలని కోరారు. ఉపాధి హామీ పనుల్లో రెండు విధాలుగా ఫొటోలు తీసే విధానాన్ని తొలగించాలని, 125 రోజుల పని పరిమితిని తొలగించి ప్రతి కుటుంబానికి 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. రోజువారీ వేతనాన్ని రూ. 800కు పెంచాలని, పని ప్రదేశాల్లో కార్మికులకు అవసరమైన తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. భూమిలేని నిరుపేదలకు 200 రోజుల పని కల్పించడంతో పాటు అర్హులైన వారికి కొత్త జాబ్ కార్డులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.



ఉపాధి హామీ పథకంలో గతంలో ఉన్న మేట్లు, సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మా గాంధీ పేరును తొలగించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చే విధానాన్ని మార్చి, మొత్తం నిధులను కేంద్ర ప్రభుత్వమే భరించాలని కోరారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అజ్మీర బిక్షపతి, సంపత్, సురేష్, ఉప్పలయ్య, మల్లేశం, నందం తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు




ముధోల్ : అక్టోబర్ 02 : విజన్ ఆంధ్ర : ముధోల్ మండల కేంద్రం లో చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గాంధీజీ దేశానికి అందించిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత వంటి విలువలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని పలువురు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గాన్ని అనుసరించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, సమాజంలో ఐక్యతను పెంపొందించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. యువత గాంధీజీ జీవిత చరిత్ర, సిద్ధాంతాలను తెలుసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమం సందర్భంగా పాల్గొన్న వారు గాంధీజీ ఆశయాలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం ప్రశాంతంగా, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

## విదేశీ విద్యా అధ్యాయానికి కస్తూరి శ్రీకాంత్ ఎంపిక



జన్నారం, అక్టోబర్ 02 (విజన్ ఆంధ్ర) : విదేశీ విద్యా అధ్యాయనం కోసం వియత్నాం దేశం వెళ్లేం దుకు ఉపాధ్యాయులు కస్తూరి శ్రీకాంత్ ఎంపిక య్యారు. విదేశీ విద్యను అధ్యయనం చేసి తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధించడానికి ఉపాధ్యాయులను వియత్నాం దేశ పర్యటనకు ఎంపిక చేసిన ఉపాధ్యాయ బృందంలో జన్నారం మండ లంలోని పొనకల్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహి స్తున్న కస్తూరి శ్రీకాంత్ కు చోటు దక్కింది. పాఠశాల లో శ్రీకాంత్ విద్యార్థులకు వినూత్నమైన పద్ధతుల్లో బోధన అందిస్తూ, సమాజ సహకారంతో పాఠశాల ను అభివృద్ధి చేసి జిల్లా, రాష్ట్ర స్థాయిలలో రీసో ర్స్ పర్సన్ గా, జాతీయస్థాయి దీక్ష పోర్టల్లో కంటెం ట్ క్రియేటర్ గా ఉండటమే కాకుండా గత సంవత్స రం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవ డం వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని జిల్లా విద్యా ధికారి నేతృత్వంలోని కమిటీ ఆయనకు విదేశీ ప ర్యటనకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా కస్తూరి శ్రీకాంత్ మాట్లాడుతూ తోటి ఉపాధ్యాయులు, వి ద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో నాకు ఈ అవ కాశం లభించడం చాలా ఆనందంగా వుందని వి యత్నాం దేశ విద్యా విధానాలను, పద్ధతులను స మగ్రంగా అధ్యయన చేసి ఇక్కడి పరిస్థితులకు అ నుగుణంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆయనను పొనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్, మండల విద్యాధికారి బి.రాజేందర్, కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులు విజయకుమార్, పీఆర్టీయూ మం డల అధ్యక్ష, కార్యదర్శులు కట్ట రాజమౌళి, అను ముల రాజన్న, ఉపాధ్యాయులు కే.రాజేశం, బి.వ నిత, సుజాత తదితరులు అభినందించారు.

# అష్ట గ్రామంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ముధోల్ : అక్టోబర్ 02 : విజన్ ఆంధ్ర ముధోల్ :మండలంలోని అష్ట గ్రామంలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పంటకు పంట కుంట, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, డ్రైనేజీ, సోక్‌పిట్ల వంటి పనులను చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గతంలో 100 రోజుల ఉపాధితో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వి.బి.జి.-రామ్‌జీ పథకంలో 120 రోజుల పనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారికి కొత్త జాబ్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ప్రత్యేక గ్రామసభలో ప్రస్తావించిన పొలం బాట రోడ్లు, కల్వర్టులు తదితర పనులను వి.బి.జి.-రామ్‌జీ పథకం ద్వారా చేపట్టి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.బి.జి.-రామ్‌జీ సాంకేతిక సహాయకుడు యోగేష్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్ పనులపై దిశానిర్దేశం చేశారు. ఉప సర్పంచ్



సావిత్రి కోటయ్య, వార్డు సభ్యులు ప్రమీల, సురేష్, జ్యోతి, సంతోష్, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు, మాజీ సర్పంచ్ కందల అశోక్, వి.డి.సి. సభ్యులు అజయ్ రెడ్డి, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ల, ఆశా వర్కర్ల సేవలు అభినందనీయం.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి

భూపాలపల్లి అక్టోబర్ 02 (విజన్ ఆంధ్ర ) గొర్లవేడు గ్రామం లో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లను సత్కారం చేసిన బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా బీజేపీ జిల్లా కార్యదర్శి శివనాత్రి వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్ మిలన్ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి మహిళా మోర్చా అధ్యక్షురాలు బూర పద్మ ముఖ్య అతిధులుగా హాజరైనారు.ఈ సందర్భంగా గొర్లవేడు అంగన్వాడీ కేంద్రం టీచర్లు, ఆయా ఆశ వర్కర్ల సేవలను అభినందిస్తూ వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి మాట్లాడుతూ నిరంతరం చిన్నారుల ఆరోగ్యం, ప్రాథమిక విద్య కోసం పాటుపడుతున్న అంగన్వాడీ సిబ్బందికి ప్రధాని మోదీ పంపిన ప్రత్యేక అభినందనలు తెలిపి వారిని గౌరవించారు. అలాగే గర్భిణులు, బాలింతలు మరియు పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సరైన పోషకాహారం యొక్క ఆవశ్యకతపై స్థానికులకు అవగాహన కల్పించారు. దేశవ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు ఆర్థిక నిధులు,



పోషకాహార సహాయం, మరియు మౌలిక వసతుల పెంపుదలకు అవసరమైన పరికరాలను అందిస్తుంది. ఇది ఒక కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత పథకం అని,. అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా జన్నె మొగిలి గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రేగొండ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాల కొమురయ్య బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు మండల జైపాల్ సాదు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్ సేవలో నా భాగస్వామ్యం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 2 : దేశ ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 సంవత్సరాల సుదీర్ఘమైన, స్వార్థరహిత ప్రజాసేవను పూర్తి చేసుకున్న అద్భుత సందర్భాన్ని పురస్కరించుకుని, కేంద్ర మరియు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం బీజేపీ నాయకులు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలో నా భాగస్వామ్యం కార్యక్రమాన్ని నిర్వహించుటకు బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజు నిన్నటి రోజున పిలుపు నిచ్చారు. శుక్రవారం రోజున బీజేపీ మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బృహత్తర శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అధికారం అంటే హోదా కాదని అదొక బాధ్యత అని ప్రధాని నరేంద్ర మోదీ గత 25 ఏళ్లుగా నిరూపిస్తున్నారన్నారు.

సమాజంలోని ప్రతి వ్యవస్థను,ప్రతి కార్యాలయాన్ని పరిశుభ్రంగా, పారదర్శకంగా ఉంచుకోవడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన బహుమతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సిద్దిపేట జిల్లా కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మేడబోయిన సరూప, వరంగల్ జిల్లా ఇన్చార్జ్ గుగ్లోత్ తిరుపతి నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, మండల ఉపాధ్యక్షులు సిరికొండ జగదీశ్వర చారి, మండల




కార్యదర్శిలు వేముల ప్రసాద్,జన్నారపు కళ్యాణ్, విష్ణు,మండల మోర్చల అధ్యక్షులు మహిళా మోర్చా అధ్యక్షురాలు కుంట సప్నారెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షులు గంగుల కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు గిరిమిళ్ల రాజు, ఎస్టి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య సుమన్, ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షులు జంగపల్లి యాదగిరి, మేడ బోయిన స్వామి, ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి తేజ, రాజేష్ ,బూత్ అధ్యక్షులు దారుణ రాజు, జిల్లా కనకయ్య, లింగయ్య, మిట్టపల్లి సత్యనారాయణ, కుంట శ్రీనివాస్ రెడ్డి బొంకూరి రజనీకాంత్ కొండ్లె సంజీవరెడ్డిపదాధికారులు మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ బాటే దేశానికి శాంతి మార్గం!

**-అహింస, శాంతి మార్గంలో నడవడమే మహాత్ముడికి నిజమైన నివాళి : సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్**

**- మత విద్వేషాలకు తావులేని లౌకిక సమాజం కోసం గాంధీ పోరాటం : సీపీఐ నేతలు**

**- ఆలయ భూముల పరిరక్షణలో అధికారులు స్పందించాలి.. గాంధీ విగ్రహానికి వినతిపత్రం**




కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): అహింస, శాంతి, లౌకికవాదం కోసం మహాత్మా గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్టలోని గాంధీ విగ్రహానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమామహేష్, సీపీఐ సీనియర్ నాయకులు ఏసురత్నం మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో అహింస, శాంతియుత పోరాట పద్ధతులను ఎంచుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. దేశంలో మత ఘర్షణలు చోటుచేసుకోకుండా, లౌకికవాదాన్ని కాపాడేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. మత సామరస్యాన్ని కాపాడేందుకు గాంధీ చేపట్టిన నిరాహార దీక్షలు దేశంలో శాంతి నెలకొల్పాలన్న ఆయన సంకల్పానికి నిదర్శనమన్నారు. అన్ని మతాల ప్రజలు సహజీవనం చేయాలన్న గాంధీ ఆశయాలు నేటికీ ప్రాసంగికమని తెలిపారు. గాంధీ హత్యకు సంబంధించిన చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ.. ఆయన జీవించి ఉంటే దేశ రాజకీయాల్లో మత విద్వేషాలకు మరింత బలమైన ప్రతిఘటన ఉండేదని నేతలు అభిప్రాయపడ్డారు.

ఆలయ భూముల పరిరక్షణపై వినతిపత్రం

జగద్గిరిగుట్ట ఆలయ భూముల పరిరక్షణ విషయంలో సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించాలని జనసేన నాయకుడు సతీష్ కోరారు. ఆలయ భూముల పరిరక్షణపై హైకోర్టు సూచనలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు, రాజకీయ నాయకుల నుంచి తగిన స్పందన లేదని ఆయన ఆరోపించారు. ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి ఆలయ భూములను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ నాయకులతో కలిసి గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్‌రావు, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, కార్యదర్శి కీర్తి, సీపీఐ నాయకులు సహదేవ్‌రెడ్డి, కృష్ణ, వెంకటేష్, నారాయణ, ఇమామ్, వినయ్, బీరప్ప, కొమురయ్య, మల్లేష్, సామేల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

---

# గాంధీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం !

**- కుత్బుల్లాపూర్ జోన్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**

**- జోనల్, సర్కిల్ కార్యాలయాల్లో మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర) : మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని జోనల్, సర్కిల్ కార్యాలయాల్లో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో ఉదయం 7.30 గంటలకు నిర్వహించిన కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను స్మరించుకున్నారు. ప్రజాసేవలో నిబద్ధత, పారదర్శకత, సామాజిక బాధ్యత వంటి విలువలను పాటిస్తూ పనిచేయాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజినీర్ సక్కుబాయి, జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.శంకర్ సింగ్, ఏఎంసీ అధికారులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు దుర్గాప్రసాద్, శివప్రకాశ్ (ఎస్‌డబ్ల్యూఎం), వివిధ శాఖల అధికారులు, హెచ్‌ఓడీలు, సిబ్బంది పాల్గొన్నారు.

గాజులరామారం సర్కిల్‌లోనూ..

గాజులరామారం సర్కిల్ కార్యాలయంలోనూ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ యు.వెంకట్రాములు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.గోవర్ధన్ గౌడ్, ఏసీపీ ఆర్.సుమిత్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఎస్.అనురాగ్ మహాదేవ్, జి.నిఖిల్‌రెడ్డితో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొని మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సేవలో ఆయన చూపిన విలువలను ఆచరించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానమే మహాదానం

**- సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ ముందే**

**- తెలంగాణ రక్షణ సేన గజ్వేల్ ఇంచార్జి కొట్టాల యాదగిరి**

గజ్వేల్, 02 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పరిధిలోని అంగడిపేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద అమావాస్యను పురస్కరించుకుని, వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో పితృపక్షాల సందర్భంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సీనియర్ నాయకులు కైలాస ప్రభాకర్ – పద్మ దంపతులు వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో ఈ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రక్షణ సేన గజ్వేల్ ఇంచార్జి కొట్టాల యాదగిరి మాట్లాడుతూ "అన్నదానం అనేది అన్ని దానాల కంటే మహాదానమని" కొనియాడారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ సందర్భాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ, సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందు వరుసలో నిలుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆర్యవైశ్యులను అభినందించారు. వ్యాపారంతో పాటు సేవాగుణాన్ని చాటుకుంటూ మంచి పేరు సంపాదించుకున్న ఆర్యవైశ్యులు, సమాజ శ్రేయస్సు కోసం అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, అయిత సత్యనారాయణ, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, తెలంగాణ రక్షణ సేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

# వార్డుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి !

**- ఆర్‌డబ్ల్యూఏల ఫిర్యాదుల పరిష్కార స్థితిపై సమీక్ష.. పెండింగ్ పనులపై ఆరా**

**- రోడ్లు, పారిశుద్ధ్యం, మురుగునీరు, దోమల నివారణపై అధికారులతో చర్చ**

**- వీధిదీపాల సమస్యల పరిష్కారానికి చర్యలు.. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్న అధికారులు**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): వార్డుల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టే లక్ష్యంతో 'వన్ డే--ఎవరీ వార్డ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ జోన్ జీడిమెట్ల సర్కిల్‌లో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సి.ఎం.సి. కమిషనర్ డాక్టర్ జి. శ్రీజన, ఐఏఎస్ ఆదేశాల మేరకు జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్ అధ్యక్షతన పద్మనగర్ రింగ్ రోడ్డులోని పద్మనగర్‌లో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్‌కు ఆర్‌డబ్ల్యూఏల ప్రతినిధులు గతంలో అందజేసిన ఫిర్యాదుల్లో ఎన్ని పరిష్కరించబడ్డాయి, ఎన్ని పనులు పురోగతిలో ఉన్నాయి, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి అనే అంశాలపై అధికారులు సమీక్షించారు. ఆయా సమస్యల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు, పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలపై ఆర్‌డబ్ల్యూఏ సభ్యులతో చర్చించారు.

స్థానిక సమస్యలపై ప్రధానంగా చర్చ

సమావేశంలో వార్డులోని రోడ్ల పరిస్థితి, పారిశుద్ధ్య నిర్వహణ,



మురుగునీటి సమస్యలు, దోమల నివారణ చర్యలు, వీధిదీపాల నిర్వహణ తదితర అంశాలను ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై చర్చ జరిగింది.

ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష

ప్రజలు, ఆర్‌డబ్ల్యూఏల నుంచి అందుతున్న ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వాటి పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించడమే కార్యక్రమం ఉద్దేశంగా అధికారులు వివరించారు. పెండింగ్‌లో ఉన్న పనులు, ఇప్పటికే ప్రక్రియలో ఉన్న పనులపై వివరాలను తెలుసుకుని తదుపరి చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్, డిప్యూటీ ఈఈ దుర్గా ప్రసాద్, డిప్యూటీ ఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) శివ ప్రకాష్, ఇన్‌చార్జి శానిటరీ సూపర్‌వైజర్ జిలానీ పాషా, ఆర్‌డబ్ల్యూఏల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉదారతను చాటుకున్న యూ టర్న్ పాఠశాల విద్యార్థులు

బోథ్. అక్టోబర్ 2. విజన్ ఆంధ్ర. విద్యార్థులలో పాఠశాల దశ నుండే సామాజిక స్రృహ, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలనే లక్ష్యంతో యూ టర్న్ ప్లే అండ్ ప్రైమరీ స్కూల్ యాజమాన్యం యూ టర్న్ స్మార్ట్ లీడర్ పోగ్రాంను చేపట్టింది. ఇందులో భాగంగా కైండ్ ఇండియా అనే ప్రత్యేక కార్యక్రమంను చేపట్టింది. ఇందులో భాగంగా బోథ్ మండలంలోని యూ టర్న్ ప్లే అండ్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు తమ ఉదారతను చాటుకున్నారు. పేద పిల్లలకు, నిరుపేద కుటుంబాల కు కావాల్సిన నిత్యావసర వస్తువులను వారి వారి కుటుంబాల నుండి సేకరించారు. వస్తువులతో పాటు ఆర్థిక సహాయంను సైతం అందించారు. విద్యార్థులు సేకరించిన వస్తువులతో పాటు వారు అందించిన ఆర్థిక సహాయంతో మరి కొన్ని నిత్యావసర సరుకులను కొనుగోలు చేసి శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలో ఉన్న శిశు గృహ లో ఉన్న చిన్నారులకు కావలసిన వస్తువులను శిశు గృహ నిర్వాహకులకు అందజేశారు. అనంతరం బంగారు గూడ లో గల పలు పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూ టర్న్ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీజీ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం

### బోడుప్పల్‌లో గాంధీ జయంతి వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

బోడుప్పల్,అక్టోబర్ 02(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బోడుప్పల్, చెంగిచెర్ల డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బాపూజీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాల ద్వారా దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి మహాత్మా గాంధీ నాయకత్వం వహించి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. సత్యం,అహింస,సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా ఉన్నాయని పేర్కొన్నారు.గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి,సీనియర్ నాయకులు రాపోలు రాములు,మేడ్చల్ జిల్లా బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త



కిషోర్ గౌడ్,బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మకు కళ్యాణ్ కుమార్,చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల దిలీప్‌రెడ్డి,మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు,బాపూజీ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలి

### గాంధీ విగ్రహం ఎదుట టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో 'డిమాండ్స్ డే'

### ఆర్డీవో ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం

నిర్మల్ : అక్టోబర్ 02 : విజన్ ఆంధ్ర : దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల సమస్యలు, డిమాండ్లను పరిష్కరించాలని ఐజేయూ పిలుపు మేరకు టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో 'డిమాండ్స్ డే' నిర్వహించారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి భూమయ్య ఆధ్వర్యంలో ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి గాంధీ పార్క్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టి, విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఆర్డీవో దేవిదాస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్ మాట్లాడుతూ.. గాంధీ జయంతిని 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినం'గా పాటిస్తున్నామని తెలిపారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



ఆధునిక కాలానికి అనుగుణంగా మీడియా రంగాన్ని సమీక్షించి, అవసరమైన విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పాత్రికేయులు, మీడియా సంస్థల భద్రత కోసం ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తీసుకురావాలని కోరారు. విధి నిర్వహణలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న దాడులు, వేధింపులు, నిర్బంధాలు, ఆన్‌లైన్ వేధింపులను అరికట్టేందుకు పటిష్టమైన చట్టపరమైన రక్షణ కల్పించాలన్నారు. గతంలో హామీ ఇచ్చిన ప్రత్యేక రక్షణలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

మీడియా ఉద్యోగుల వేతనాలను ప్రస్తుత జీవన వ్యయాలు, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సవరించేందుకు కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని కోరారు. ముద్రణ, ప్రసార, డిజిటల్ మీడియా సిబ్బందికి న్యాయమైన వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేసి నగదు రహిత వైద్య సేవలు అందించాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ నిరసన కార్యక్రమానికి సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, నిర్మల్ జిల్లా కార్యదర్శి కె. రాజన్న, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కిరణ్, బీసీ--ఎస్సీ--ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు వై. సాయన్న, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామగిరి రవీందర్, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ హైదర్ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు గాండ్ల రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమ ప్రమోద్ రెడ్డి, జిల్లా కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షులు మనోజ్, వేణు, అశోక్, రవీందర్,సంయుక్తకార్యదర్శిహనుమాండ్లు, జిల్లా కమిటీ సభ్యులు మధు, రవి కుమార్, రాజేశం, లింగేష్, షిండే మహేష్, గౌతమ్, ఖానాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు సట్ల శంకర్, కైసర్, శాంకేత్, పర్వేజ్, సాజిద్, రాకేష్, ఉస్మాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆదర్శనీయం

### – జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య

### - సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

### - జాతిపిత చిత్రపటానికి నివాళులర్పించిన అధికారులు

నస్పూర్(మంచిర్యాల), అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): జాతిపిత మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య పేర్కొన్నారు.

శుక్రవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు



కలెక్టర్ వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) మోతిరామ్, ఇతర జిల్లా స్థాయి అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య హాజరయ్యారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. సత్యం, అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో ప్రపంచానికే సరికొత్త ఉద్యమ పంథాను చూపి స్వతంత్రం సాధించిపెట్టారని గుర్తుచేశారు. గాంధీజీ కనబరిచిన నిరాడంబర జీవనం, సేవా స్ఫూర్తి నేటి యువతకు, భావితరాలకు నిత్యం స్ఫూర్తిదాయకమన్నారు.

సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని కాపాడుకోవాలని, ముఖ్యంగా ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్కరూ నిజాయితీ, బాధ్యతాయుత ప్రవర్తన, పారదర్శకతను జీవన విధానంగా మలచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బాపూజీ కలలు కన్న పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మేడిపల్లిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**- ముఖ్య అతిథిగా డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ..**

**- తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో 300 పండ్ల మొక్కల పంపిణీ**

బోడుప్పల్,అక్టోబర్ 02(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిపల్లి వీరాంజనేయ ఆలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి,పర్వతాపురంలోని గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ స్థానికులకు సుమారు 300 పండ్ల, పూల మొక్కలను స్వయంగా పంపిణీ చేశారు. అనంతరం అమ్మఒడి అనాథాశ్రమంలోని సుమారు 50 మంది పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ శైలజ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మహాత్మా గాంధీ శాంతి, అహింసా సిద్ధాంతాలను ఆచరించి దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి విశేష సేవలందించారని నాయకులు పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి జలంధర్ రెడ్డి, బుచ్చి యాదవ్, డీసీసీ కార్యదర్శి బండారి రవీందర్,మాజీ మేయర్ అమర్‌సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి శ్రీరాములు, వివిధ డివిజన్ల కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, బీసీ, ఎస్సీ సెల్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొంపల్లిలో ఘనంగా మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు

**– కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తల నడుమ వేడుకలు**

**– దంపతులను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర) : కుత్బుల్లాపూర్ మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం కొంపల్లిలో ఘనంగా నిర్వహించారు. కొంపల్లిలోని సాయి కృపా అపార్ట్‌మెంట్స్‌లో ఉన్న వారి కార్యాలయంలో కుటుంబ సభ్యులు, అభిమానులు, పార్టీ కార్యకర్తల సమక్షంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సన్న కవితా శ్రీశైలం యాదవ్, సన్న శ్రీశైలం యాదవ్ దంపతులను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ మండలంలో మహిళా ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించిన సన్న కవితా



శ్రీశైలం యాదవ్ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాళ్లు సన్న కవితా శ్రీశైలం యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది.

# శంకరప్ప మృతదేహానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నివాళులు

సదాశివపేట : విజన్ ఆంధ్ర : సదాశివపేట మండలం అంకెనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం రామన్న తండ్రి సిరిపురం శంకరప్ప మృతి విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అంకెనపల్లి గ్రామానికి వెళ్లి శంకరప్ప పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఓదార్చారు. శంకరప్ప మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుడ్ల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ భాను, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ నర్సింలు,



నాయకులు అంజయ్య, శ్రీశైలం, ఆనంద్, రాజు, సతీష్, సంగప్ప, అగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్కు స్థలాన్ని కాపాడాలి!

**-సాయి లక్ష్మీ లేఅవుట్‌లో 2,000 గజాల ఓపెన్ స్పేస్ పరిరక్షణకు జేఏసీ డిమాండ్**

**-నిర్మాణ పనులు నిలిపివేసి.. స్థలాన్ని సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని విజ్ఞప్తి**

**- గాంధీ జయంతి సందర్భంగా వినతిపత్రం.. చర్యలు లేకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరిక**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): ప్రగతినగర్‌లోని సాయి లక్ష్మీ లేఅవుట్‌లో ప్రజా వినియోగానికి కేటాయించిన సుమారు 2,000 గజాల పార్కు, ఓపెన్ స్పేస్ స్థలాన్ని పరిరక్షించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో జేఏసీ నాయకుడు ఆకుల సతీష్ మాట్లాడుతూ.. సాయి లక్ష్మీ లేఅవుట్‌లోని సర్వే నంబర్లు 181, 183, 186లోని ప్రభుత్వ భూమిలో సుమారు 2,000 గజాల స్థలాన్ని లేఅవుట్‌లో పార్కు, ప్లే ఏరియాగా ప్రజా అవసరాల కోసం కేటాయించారని తెలిపారు. జీఓ నంబర్ 1076, 03-05-1995 తేదీతోపాటు సంబంధిత రికార్డుల ప్రకారం ప్రజా వినియోగానికి ఉద్దేశించిన స్థలాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

**రూ.10 లక్షలతో ప్రహరీ గోడ**

గతంలో ప్రగతినగర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రజా నిధులతో సుమారు రూ.10 లక్షలు వెచ్చించి పార్కు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, ప్రజా వినియోగానికి అనుగుణంగా అభివృద్ధి చేసినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. అయితే అనంతరం కొందరు ప్రైవేటు వ్యక్తులు స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం పార్కు స్థలంలో జేసీబీలతో మట్టి తవ్వకాలు చేపట్టడంతోపాటు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే పనులను నిలిపివేయకపోతే ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలం శాశ్వతంగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**గతంలోనే అధికారులకు ఫిర్యాదులు**

ఈ స్థలంపై గతంలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో అప్పటి ఐఏఎస్



అధికారి గోపీ హెచ్ఎండీఏ అధికారులకు లేఖ రాసి పార్కు స్థలాన్ని పరిరక్షించడంతోపాటు నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని కోరినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. అయినప్పటికీ ప్రస్తుతం మళ్లీ నిర్మాణ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, దీనిపై అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. స్థలాన్ని వెంటనే సర్వే చేసి హద్దులు నిర్ధారించాలని, పాత గ్రామపంచాయతీ, హెచ్ఎండీఏ, మున్సిపల్, రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. పార్కు స్థలానికి సంబంధించి జారీ చేసిన అనుమతులను సమీక్షించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అనుమతులను రద్దు చేయాలని కోరారు.

**ప్రజా వినియోగంలోకి తీసుకురావాలి**

పార్కు స్థలాన్ని మున్సిపల్ కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకుని ప్రజా వినియోగానికి అనుగుణంగా అభివృద్ధి చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. ప్రభుత్వ, ప్రజా స్థలాన్ని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, స్థలాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ చర్యలు తీసుకోని అధికారుల పాత్రపై విచారణ జరిపించాలని కోరింది. అవసరమైతే ప్రహరీ గోడను పునర్నిర్మించి, 'ప్రభుత్వ/మున్సిపల్ పార్కు స్థలం -- ప్రజా వినియోగం కోసం' అనే బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసింది."సుమారు 2,000 గజాల విలువైన పార్కు స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లనివ్వం. కాలనీ ప్రజలతో కలిసి స్థలాన్ని పరిరక్షించి, తిరిగి ప్రజా వినియోగంలోకి తీసుకువచ్చే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. అధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించాలని, నిర్మాణ పనులను నిలిపివేసి పార్కు స్థలాన్ని పరిరక్షించాలని కోరారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులను, న్యాయస్థానాన్ని ఆశ్రయించి తదుపరి చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, బిక్షపతి, గోపాల్ నాయక్, ఎల్ల స్వామి, ఈశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, హనుమయ్య, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడి ఆశయాలే స్ఫూర్తిదాయకం!

**- జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో గాంధీ జయంతి వేడుకలు**

**- మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ ఎన్. సురేష్, డీఐపీ పి. నరేంద్రరెడ్డి, పోలీసు సిబ్బంది కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# గాంధీజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**- కుత్బుల్లాపూర్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు**



**- విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కొలన్ హన్మంత్ రెడ్డి**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్‌లోని 286వ డివిజన్‌లో గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ అహింసా సిద్ధాంతం, సత్యనిష్ఠ, దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి ఆయన చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. కార్యక్రమంలో డీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మీ, మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరేష్, డీసీసీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు బోడుప్పల్ లో విద్యుత్ సరఫరాలో అంతరాయం...

బోడుప్పల్,అక్టోబర్ 02( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : నేడు చిలుకానగర్ విద్యుత్ డివిజన్ ఇందిరానగర్ ఫీడర్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు చిల్కానగర్ విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఇందిరా నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సాయి దుర్గానగర్,బయ్యన్నగూడ, గణేష్‌నగర్,వీరారెడ్డినగర్ (కొంత భాగం),ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ప్రధాన రహదారి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి కోరారు.

# గాంధీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం!

**- సత్యం, అహింస, శాంతి మార్గంలో గాంధీజీ పోరాటం చిరస్మరణీయం**

**- ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి: కూన శ్రీశైలం గౌడ్**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): మహాత్మా గాంధీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి అనే సిద్ధాంతాలతో గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపారని గుర్తుచేశారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, గాంధీజీ చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని మహాత్మా గాంధీకి



ఘనంగా నివాళులర్పించారు.

# గాంధీ బాటలోనే సమసమాజ స్థాపన

**- శాంతి, అహింసతోనే సమాజంలో సమానత్వం సాధ్యం**

**- మహాత్ముడి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

**- రంగారెడ్డి నగర్ డివిజన్‌లో గాంధీ జయంతి వేడుకలు**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): మహాత్మా గాంధీ చూపిన శాంతి, అహింస మార్గాలను అనుసరించడం ద్వారా సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని 127--రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో శాంతి, సమానత్వం, సామరస్యాన్ని నెలకొల్పేందుకు గాంధీజీ చూపిన మార్గం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. శాంతి, అహింసనే గాంధీజీ ప్రధాన ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపారని గుర్తుచేశారు. ప్రస్తుత సమాజంలోనూ గాంధీజీ ఆశయాలకు ప్రాధాన్యం ఉందని, ప్రతి ఒక్కరూ ఆయన బోధించిన శాంతి, అహింసా సిద్ధాంతాలను ఆచరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, జల్దా లక్ష్మీనాథ్, ఎల్లయ్య, అబ్దుల్ ఖాదర్, బాలయ్య, రాములు, శ్రీనివాస్, సత్యనారాయణ, రాజిరెడ్డి, నీలగిరి తిమ్మయ్య, నవీన్, బిర్జు సింగ్, విజయ్, మల్లీశ్వరి, పద్మ, కమలాబాయి, యాదిరెడ్డి, కార్తీక్, బాలు నేత, ఎర్వ సాయి కిరణ్ (బంటి), సతీష్ గట్టోజి, గౌస్, అంజన్న, అల్లూ, సోను తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా గాదిగూడ మండల పరిధిలోని పర్సవాడ (బి)

# గ్రామ పంచాయతీలో ప్రత్యేక గ్రామా సభ

గాంధీ జయంతి సందర్భంగా గాదిగూడ మండల పరిధిలోని పర్సవాడ (బి) గ్రామ పంచాయతీలో ప్రత్యేక గ్రామా సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఎదీ-+=ూవీ+ (వైబ్రేంట్ బ్లాక్స్ - గ్రామ పంచాయతీ ) వికసిత్ గ్రామ్ పంచాయతీ ప్లాన్ (జీపీడీపీ ) రూపకల్పన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ విశేష కార్యక్రమానికి సంబంధించిన వివరాలను కళ్యాణి షెసెందర్ (సర్పంచ్ / స్థానిక ప్రతినిధి) ఆధ్వర్యంలో ఈ గ్రామ సభ ప్రణాళికా ప్రారంభోత్సవం జరిగింది. రాధేశ్యామ్ పంచాయతీ సెక్రటరీ పరిపాలనాపరమైన ఏర్పాట్లను చూసుకుంటూ, గ్రామ అభివృద్ధి ప్రణాళికపై అవగాహన కల్పించారు. వికసిత్ గ్రామ్ పంచాయతీ ప్లాన్ (ఎదీ-+=ూవీ+) ప్రధానాంశాలు గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామంలోని మౌలిక వసతులు, తాగునీరు (జలజీవన్ మిషన్), పరిశుభ్రత, ఉపాధి అవకాశాల మెరుగుదలకు అవసరమైన ప్రణాళికలను (జీపీడీపీ)



ఈ సభలో చర్చించారు. గ్రామ సభ తీర్మానాలు, సర్పంచ్, సెక్రటరీ గ్రామ ప్రజల సమక్షంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన కీలక తీర్మానాలను ఆమోదించి, ప్రభుత్వ నివేదికల పోర్టల్‌లో నమోదు చేయడానికి చర్యలు తీసుకున్నామని సర్పంచ్ కళ్యాణి శేసెందర్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మెస్రం నాగోరావ్, కైలాస్, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి గ్రామ మ్యాప్ దోహదం నీటి వనరుల పరిరక్షణతో పాటు రైతులకు అవగాహన కల్పించిన అధికారులు

లింగాల గణపురం అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కుందారం గ్రామంలో గ్రామ సర్పంచ్ కుకట్ల రాజు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ మ్యాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. రాబోయే రోజుల్లో ఎల్-నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని వీబీ-జీ రామ్ జీ పథకం ద్వారా గ్రామ మ్యాప్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ కుకట్ల రాజు యాదవ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి ప్రణాళికలో గ్రామ మ్యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గ్రామంలోని కుంటలు, చెరువులు, వ్యవసాయ భూములు, ఇళ్లు తదితర వివరాలను మ్యాప్ ద్వారా రైతులకు వివరించారు. ఇప్పటికే ఊట కుంటలు ఏర్పాటు చేసుకున్న రైతుల అనుభవాలను తెలియజేస్తూ, కొత్తగా ఊట కుంటలు ఏర్పాటు చేసుకునే విధానం, వాటి ప్రయోజనాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాలమాకుల రవి, పంచాయతీ కార్యదర్శి బర్ల మదు, వార్డు సభ్యులు జక్కుల రంజిత్, పాలమాకుల సోమలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, ఐూలు, గ్రామ పెద్దలు శాడ మైస రాములు, వంగా నాగరాజు, పల్లపు రవి, గంగపురం నర్సింహులు, శాడ క్రిష్ణ మూర్తి, పాలమాకుల ఎల్లయ్య, రైతులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ



జన్నారం, అక్టోబర్ 02 (విజన్ ఆంధ్ర) : పోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. జన్నారం మండలంలోని పో నకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం రోజున సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ ఆధ్వర్యంలో ప్రత్యే క గ్రామసభ నిర్వహించారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి సర్పంచ్ పూలమాలలు వేసి నివా ళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం కార్యాల యం ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. గ్రామ సభలో భాగంగా ఉపాధి హామీ పనులు, వివిధ ర కాల పనుల వివరాలను వివరించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ఉపస ర్పంచ్ అప్పల జలపతి వార్డు సభ్యులు పంచాయ తీ ఈవో రేగొండ రాహుల్, అంగన్వాడీ టీచర్లు, ఐకె పి, ఏఎన్ఎం సిబ్బంది, అగ్నిశాఖ, పోలీస్, విద్యాశా ఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి !

**- ఆరోగ్య భద్రత, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు కల్పించాలని డిమాండ్**

**- విధి నిర్వహణలో జర్నలిస్టులపై దాడుల నివారణకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి**

**- గాంధీ విగ్రహం వద్ద నిరసన.. రాష్ట్రపతి దృష్టికి సమస్యలను తీసుకెళ్లేలా వినతి**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఔజీ--×జీఖ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జీడిమెట్ల గ్రామంలోని 44వ నంబర్ జాతీయ రహదారి సమీపంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం జర్నలిస్టులు తమ సమస్యలను ప్రస్తావిస్తూ నిరసన తెలిపారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గాంధీజీ ద్వారా దేశ అత్యున్నత నాయకురాలు, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి తీసుకెళ్లేలా కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రధాన డిమాండ్లు ఇవే..

జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు సంపూర్ణ ఆరోగ్య భద్రత కల్పించాలని, వర్కింగ్ జర్నలిస్టులందరికీ తక్షణమే హెల్త్ కార్డులు మంజూరు చేసి మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి నివాస వసతి కల్పించాలని కోరారు. అలాగే విధి నిర్వహణలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు రావాలని కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిర్వహించిన ఈ ఆందోళనలో ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కమిటీ అధ్యక్షుడు గోలిపల్లి దయాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగేంద్రచారి, సలహాదారులు గుంటూరు శేఖర్, లాలయ్య, పాత్రికేయులు కలికిమూర్తి, రణదీర్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, కె. రాజు యాదవ్, సంతోష్, సైదులు, గ్రంధాలు, అన్వార్, నవీన్, ప్రవీణ్, బుస్సా రాజు యాదవ్, శంకర్, ముత్యాలు, కృష్ణగౌడ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 25 GO రద్దు చేయాలి

నారాయణఖేడ్ అక్టోబర్ 02 (విజన్ ఆంధ్ర ): నారాయణఖేడ్ కేంద్రంగా జరిగిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరైన తపస్ రాష్ట్ర కోశాధికారి భాస్కర్ దేశ్ మాట్లాడుతూ...ప్రభుత్వం౧ా=జ రిపోర్ట్ ను వెంటనే తీసుకుని 51% ఫిట్ మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వ హామీ ప్రకారం జ౧ూ రద్దుచేసి ౧ూూ అమలు చేయాలని ,మరియు +ూ 25 ను రద్దు చేసి ప్రాథమిక పాఠశాలల్లో తరగతి కి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, పెండింగ్ బిల్లులను ఏక మొత్తంగా ఒకేసారి విడుదల చేయాలని, ఖ+దీఎ, ౧ూూ ఉద్యోగులకు టైమ్ స్కేల్ వర్తింపజేస్తూ, సమ్మె కాలపు జీతం చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దుకింద వేతనాలు ఇవ్వాలని, అన్ని గురుకులాల సమయాలు ఒకే విధంగా ఉండాలని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించడం లో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తే మరో ఉద్యమాన్ని చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్,రాష్ట్ర సేవా విభాగ్ ప్రముఖ్ చంద్రశేఖర్,జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్ర కాంత్, జిల్లా అధ్యక్షులు దత్తాత్రి, ప్రధాన కార్య దర్శి సుధాకర్, ఉపాధ్యక్షులు వినయ్, మల్లికార్జున్, లక్ష్మణ్, కిషన్,నారాయణ ఖేడ్ డివిజన్ అధ్యక్షులు జగదీశ్వర్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ రహీమ్ జన్మదిన వేడుకలు

**- రాజ్యాంగ రక్షణ, మానవ హక్కుల పరిరక్షణే శ్వాసగా నిరంతర పోరాటం**

**- అణగారిన వర్గాల న్యాయమైన హక్కుల సాధన కోసం నిరంతరం శ్రమిస్తున్న నేత**

**- పూలమాలలు, శాలువాలతో ఘన సన్మానం**

**- పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజాసంఘాల నాయకులు**




నారాయణఖేడ్, అక్టోబర్ 02 (విజన్ ఆంధ్ర ):
అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్, మరియు రైతు సంక్షేమ సమితి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ రహీమ్ జన్మదిన వేడుకలు స్థానిక నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి.

అంబేద్కర్ పూలే సేవా సమితి డివిజన్ అధ్యక్షులు ఎస్. నర్సింలు మరియు అంబేద్కర్ భవన్ ఇన్చార్జి భీమా సేన సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రజాసంఘాల నాయకులు, మేధావులు మాట్లాడుతూ... అబ్దుల్ రహీమ్ గారు రాజ్యాంగ రక్షణ కోసం, దేశంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం, దళిత, గిరిజన, బలహీన మరియు మైనారిటీ వర్గాల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆయన ఎల్లప్పుడూ ముందుండి పోరాటాలు చేస్తున్నారని ప్రశంసించారు. పేదలు, రైతుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో ఆదర్శనీయమని, ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

అనంతరం ఈ జన్మదిన వేడుకలకు హాజరైన ముఖ్య నాయకులు, కార్యకర్తలు అబ్దుల్ రహీమ్ గారికి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

ఈ జన్మదిన వేడుకల్లో ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గైని సాయిలు, ప్రముఖ న్యాయవాది నాథన్ డ్యానీ, మాజీ ఎంపీటీసీ నర్సప్ప, సామాజిక సేవా కార్యకర్త ఓం ప్రకాష్, మాలమహానాడు డివిజన్ అధ్యక్షులు విశ్వనాథ్, కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటరీ నర్సింలు,జిల్లా నాయకులు గణపతి నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ జిల్లా అధ్యక్షులు రాజ్కుమార్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్. సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

అలాగే నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి గౌస్ చిస్తి, జిల్లా చైర్మన్ దుర్గా ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మైనొద్దీన్ ఖురేషి, రజాకర్ల సంఘం రాష్ట్ర కన్వీనర్ ప్రశాంత్, సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, నారాయణ, కృష్ణ, డివిజన్ జనరల్ సెక్రెటరీ అశోక్, సిపిఐ నాయకులు అశోక్, సుధాకర్, విజయ్, ప్రేమ్, అనిల్ తదితరులతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు, అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు విఠల్, బాలాజీ, విజయ్ క్రాంతి రిపోర్టర్, సూర్య రిపోర్టర్ గౌతమ్, కాశీరామ్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



# రాంపూర్ లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

గాదిగూడ, అక్టోబర్ 02(విజన్ ఆంధ్ర ):మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ హేరేకుంరా జంగు పటేల్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రామ పటేల్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వేచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.అనంతరం గ్రామ పంచాయతీలో గ్రామ సభ నిర్వహించారు.కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షులు వనులే దావుజీ,హేరేకుంరా చిత్రు పటేల్, హేరేకుంరా ,హేరేకుంరా,నాగోరావ్,ఉపసర్పంచ్ కప్పుర్,పంచాయతీ కార్యదర్శి సునీల్,ఆత్రం నాగోరావ్,అంగన్వాడీ టీచర్లు కమలబాయి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



కాటారం డివిజన్ ప్రతినిధి, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర ): విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో కూడిన సమతుల భోజనాన్ని అందించాలని తాసిల్దార్ నాగరాజు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వంట గదులను పరిశీలించాలి. అపరిశుభ్ర వాతావరణం లేకుండా ఉండాలని సిబ్బందికి సూచించారు. అలాగే స్టోర్ రూంను పరిశీలించారు. పాఠశాల ఆవరణ ఆటలు ఆడుకునేందుకు అనుకూలంగా తీర్చిదిద్దాలని గుర్తించారు. దూర ప్రాంతాల నుంచి తల్లిదండ్రులను వదిలి గురుకుల పాఠశాలల్లో విద్యార్జన కోసం వస్తున్న విద్యార్థుల పట్ల బోధన, బోధనేతర సిబ్బంది మానవతా దృక్పథం తో పాటు మంచి సహకారాన్ని అందించాలని తాసిల్దార్ నాగరాజు కోరారు. విద్యతో పాటు మంచి పౌష్టిక ఆహారాన్ని, ఆరోగ్యంగా ఉండేందుకు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

# గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి:

## ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు



కాటారం డివిజన్ ప్రతినిధి, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం పండ్లు మరియు పులిహోర పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ సత్యం, అహింస, సత్యాగ్రహం అనే మార్గాలను ఆయుధాలుగా చేసుకుని ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని తెలిపారు. గాంధీజీ చూపిన శాంతి, సహనం, సోదరభావం, సామాజిక సమానత్వం వంటి విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి రోజున స్మరించుకోవడమే కాకుండా రోజువారీ జీవితంలో సత్యం, అహింస, సేవా భావాన్ని ఆచరించాలని పిలుపునిచ్చారు. యువత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛమైన, శాంతియుతమైన సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మద్ది నవీన్ కుమార్, కాటారం సర్పంచ్ పంతకాని సదవాలి, ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తీర్మాల సమ్మయ్య, డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బిరెల్లి రమేష్, భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పవిత్రం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మద్ది సూర్యనారాయణ, వాసవి సేవాదళ్ జిల్లా అనంతల శ్రీనివాస్, కార్యదర్శులు కలికోట శ్రీనివాస్, కమటాల రవీందర్ , జిల్లా ఆర్యవైశ్య సంఘం యువజన అధ్యక్షులు దారం నాగేష్, మద్ది లక్ష్మీ నరసింహామూర్తి కోశాధికారి నంద కిశోర్, అల్లాడి ఓం ప్రకాష్, కిరణ్ ,బీరెల్లి అంజయ్య, మద్ది శ్రీమన్ , మద్ది సంపత్, పనగంటి ప్రకాష్, చందా భాస్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నం అంజయ్య, కావ్వాల చంద్రశేఖర్, ఆత్మకూరి కుమార్ యాదవ్, గోనె మహేష్, జక్కు శ్రవణ్, మారగోని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించేఎం ఎస్ ఎఫ్ జాతీయ ప్రతినిధులసభను విజయవంతం చేయండి..మడిపల్లి శ్యామ్ మాదిగ ఎం ఆర్ పీ ఎస్ ఎం ఎస్ ఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి..

భూపాలపల్లి జిల్లా,రేగొండ, అక్టోబర్ 2, (విజన్ ఆంధ్ర):రేగొండ మండల కేంద్రం లోని ఎంపీడీఓ ఆఫీస్ ఆవరణంలో శుక్రవారం అత్యవసర ఎం ఆర్ పీ ఎస్ మీరా మండల సమావేశం బొట్ల మాదిగ రమేష్ మాదిగ, రేగొండ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించగా,

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడిపల్లిశ్యామ్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించడానికి గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి సారథ్యంలో 30 ఏళ్ల పోరాటం కొనసాగించామని అందువల్ల వర్గీకరణ ఫలాలు వృధాగా పోకుండా విద్యా ఉద్యోగ రంగాలలో ఎస్సీ వర్గీకరణ వల్ల 9 %శాతం ఫలితాలను సంపూర్ణంగా అందుకునే విధంగా విద్యార్థులు నిరుద్యోగులు తమ నైపుణ్యాన్ని సామర్థ్యాన్ని పెంచుకోవాలని అన్నారు. మాదిగ విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకు వెళ్లడానికి మేధస్సును విజ్ఞానాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 6న చలో ఉస్మానియా యూనివర్సిటీ ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల మహాసభను విజయవంతం చేయాలని



అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ,జిల్లా నాయకులు నిరపటి అశోక్ మాదిగ, మీరా మండల అధ్యక్షులు కొండమల్ల ఐలయ్య మాదిగ, వీరా మండల అధికార ప్రతినిధి సావటి సంతోష్ మాదిగ, మీరా మండల అధికార ప్రతినిధి జూపాక స్వామి మాదిగ,వీరా గ్రామ కమిటీ అధ్యక్షులు కాజీపేట రమేష్ మాదిగ తదితర ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల అధ్యక్షులు బొట్ల రమేష్ మాదిగ కొండమల్ల ఎల్లయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గురుదేవ ఆశ్రమంలో భక్తిశ్రద్ధలతో చండీ హోమం..

భూపాలపల్లి జిల్లా, రేగొండ, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర)గోరికొత్తపల్లి మండలకేంద్రంలోని గురుదేవ ఆశ్రమంలో సహజానంద స్వాముల వారి ఆధ్వర్యంలో జరుగుతున్న సప్తాహ కార్యక్రమం లో భాగంగా 7 వ రోజు. “శివాయ నమః ఓం “స్మరణతో పాటు చండీ హోమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది భక్తుల జపం ఇట్టి నామం ఏడు రోజులపాటు అఖండంగా జరుగుతున్న కార్యక్రమం లో భాగంగా శ్రీశ్రీశ్రీ సహజానంద స్వామి మాట్లాడుతూ..ఎక్కడ చండీ ఆరాధనలు జరుగుతాయో అక్కడ దుర్భిక్షం ఉండదు. దుఃఖం అనేది రాదు. ఆ ప్రాంతంలో అకాల మరణాలు ఉండవని లోక కల్యాణం, సర్వజనుల హితం కోసం పరబ్రహ్మ స్వరూపిణి అయిన చండికా పరమేశ్వరులను పూజించాలని

కలియుగంలో చండీ పారాయణకు మించిన శక్తిమంతమైన ఫలసాధనం మరొకటి లేదని శాస్త్రవచనం. ఇహపర సాధనకు చండీ హోమం ఉత్తమం అని,ఏడు వందల మంత్రాలతో కూడిన చండీ సప్తశతిని పారాయణ చేసి, హోమం నిర్వహించడమే చండీ హోమం.అని,

దేశోపద్రవాలు శాంతించడానికి, గ్రహాల అనుకూలతకు, భయభీతులు పోవడానికి, శత్రు సంహారానికి, శత్రువులపై విజయం సాధించడానికి తదితర కారణాలతో చండీ యాగం చేస్తారని .ఇక, శత చండి చేస్తే



వీటిలో చండీ హోమం, నవ చండీ, శత చండీ యాగాలను తరచుగా, సహస్ర చండీ యాగాలను అరుదుగా చేస్తుంటారు. అయుత చండీ యాగాలను చేయడం చాలా అరుదు.అని జగన్మాత చాలా ప్రచండ శక్తి. ఒక్క భూగ్రహమే కాకుండా విశ్వాంతరాళాలని అంటిపెట్టుకునే ఉంటుంది.అని

ఆమె ఆదిశక్తి, పరాశక్తి, జ్ఞానశక్తి, ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, కుండలినీ శక్తి! అందుకే ఆమెకు అంత ప్రాధాన్యం.అని లోక రక్షకులైన అమ్మవారి స్వరూపాల్లో చండీ ఒకటి. లోక కల్యాణం కోసం, విశేష కార్యసిద్ధి కోసం సకల చరాచర జగత్తు సృష్టికి, స్థితికి, లయకు మూల కారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తోందనిచండీ సప్తశతిలో 700 మంత్రాలు ఉంటాయని ప్రతీతి. అయితే, ఇందులో ఉన్న మంత్రాలు 578 మాత్రమే. ఉవాచ మంత్రాలు, అర్ధశ్లోక, త్రిపాద శ్లోక మంత్రాలతో కలిపి మొత్తం 700 మంత్రాలయ్యాయని. దుర్గ లేదా చండీ సప్తశతి మూడు చరిత్రలుగా, 13 అధ్యాయాలుగా ఉంటుంది. తొలి భాగంలో ఒకే ఒక అధ్యాయం ఉంటుంది.అని రెండో భాగంలో మూడు అధ్యాయాలు, మూడో భాగంలో తొమ్మిది అధ్యాయాలు ఉన్నాయి. వీటిలో మధుకైటభ వధ, మహిషాసుర సంహారం, శుంభనిశుంభుల వధతోపాటు బ్రహ్మాది దేవతలు చేసిన పవిత్ర దేవీ స్తోత్రాలు ఉంటాయని

పూజ, పారాయణ, హోమం. ఈ మూడు పద్ధతుల్లో జగన్మాతను ప్రసన్నం చేసుకుంటారని ఈ సందర్భంగా సహజానంద స్వాములవారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దివ్యానంద సరస్వతి, నిర్మలానంద స్వామి, శాంతానంద స్వామి, అఖండానంద స్వామి భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ముధోల్ : అక్టోబర్ 02 : విజన్ ఆంధ్ర ముధోల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముధోల్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో షబానా బేగం ఇజాజోద్దీన్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీ చౌక్‌లో చైతన్య యూత్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.జయంతిని పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు, ప్రతి పంట పొలంలో నీటి కుంటలు ఏర్పాటు చేసి నీటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి నీటి బొట్టును వృథా కాకుండా కాపాడాలని సూచించారు.కార్యక్రమంలో ముధోల్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కోరి లావణ్య, ఈఓ అన్వర్ అలీ, వార్డు సభ్యులు బషీర్, బత్తినోళ్ల సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

### రూ.55 లక్షలతో కమ్యూనిటీ షెడ్ల నిర్మాణాలకు భూమిపూజ

### ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబర్ 2: గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పర్యటించారు. ఎ్యాణిఖీ నిధులతో చేపట్టనున్న కమ్యూనిటీ షెడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. చించుఘాట్, పందిరిలొద్ది, అంకాపూర్, లోహారా, టిప్పా, హట్టిగుట్ట గ్రామాల్లో రూ.5 లక్షల చొప్పున, లింగుగూడ గ్రామంలో రూ.25 లక్షలతో చేపట్టనున్న పనులకు భూమిపూజ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మొత్తం రూ.55 లక్షల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గిరిజన ప్రజలకు రహదారులు, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల ఏర్పాటైన గిరిజన కాలనీల్లో విద్యుత్ కనెక్షన్లు, ఇతర ప్రాథమిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి త్వరలోనే అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.



గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి ఎంతో కీలకమని పేర్కొన్న ఆయన, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ అందించి, ఆదిలాబాద్‌లో రానున్న పారిశ్రామిక అభివృద్ధిలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దయాకర్, నాయకులు కార్తీక్, విశాల్, ముకుంద, విట్టల్ ముకుంద, గ్రామ పటేళ్లు, సర్పంచులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం.. కళ్లముందే ఎండిపోతున్న పంటలు

**- యక్కర్పల్లి శివారులో రెండు నెలలుగా మొరాయించిన ట్రాన్స్‌ఫార్మర్**

**- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు**

సారంగాపూర్ సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర): అన్నదాతల కష్టాలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. సారంగాపూర్ మండలంలోని ఆలూరు సబ్‌స్టేషన్ పరిధిలోని యక్కర్పల్లి శివారు చౌరస్తా వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి ఏకంగా రెండు నెలలు కావొస్తున్నా విద్యుత్ శాఖ అధికారుల్లో మాత్రం చలనం లేదు.
?సాగు కోసం విద్యుత్ లేక పొలాలు బీడువారే పరిస్థితికి చేరుకున్నాయి. కాలం కలిసిరాక, మరోవైపు అధికారుల ఉదాసీనత వల్ల తమ పెట్టుబడులు బూడిదవుతున్నాయని రైతులు వాపోతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిన విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించి తమను ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

భూపాలపల్లి అక్టోబర్ 02 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రం లో మహాత్మా గాంధీ గారి 157వ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు సత్యం, అహింస, శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకొని దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని అన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, పీసీసీ సభ్యుడు చల్లూరి మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుందర్, వెంకీ యాదవ్, పరమేశ్వరి, ప్రేమ్ కుమార్, కౌన్సిలర్లు పృధ్వి, స్వామి, సహదేవ్, అరుణ్ రావు, బొద్ద



రాజేష్, శ్రీనివాస్, శారద, చల్ల రేణుక, జంబోజు పద్మ, ఆఫీస్ హైమద్ పాల్గొన్నారు. అలాగే చీఖ× నాయకులు సురేష్, రాజు, నాగరాజు, విజయభాస్కర్, అఖిల్, సాయి, రత్నాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పృధ్వి, చరణ్, శివ, సహదేవ్, శారద, అశోక్ తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు.

## గాంధీజీ పోరాట స్ఫూర్తితో ప్రజా స్వామ్యాన్ని ఓటు హక్కును కాపాడుకోవాలి

### సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 2 మత సామరస్యాన్ని కాపాడాలి,గాంధీజీ పోరాట స్ఫూర్తి తో ప్రజాస్వామ్యాన్ని,ఓటు హక్కును కాపాడుకోవాలని సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల ఓటు హక్కు రక్షించుకోవాలని దీని కోసం గాంధీజీ ఇచ్చిన అహింస వాదంతో ముందుకు సాగాలని, గాంధీజీ ఇచ్చిన పిలుపుమేరకు తన సిద్ధాంతాలను అమలు చేస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రజలే ఓటు హక్కు కాపాడుకోవాలని దీని కోసం దేశ ప్రజలందరూ పోరాడలన్నారు.ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఓట్లను తొలగించడం సరైన పద్ధతి కాదని,ఓటు హక్కును చట్టబద్ధత అని,అందరికీ ఓటు హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు, భిన్నత్వంలో ఏకత్వం ఉన్నటువంటి దేశం మనదని



నీ మతాలకు ప్రాంతాలకు కులాలకు అతీతంగా ప్రజాస్వామ్య బద్ధంగా జీవించే హక్కు ప్రజలకు ఉందన్నారు, మతాలను ఒకరిపై ఒకరు మీద రుద్దే హక్కు ఎవరికీ లేదని దేశంలో బిజెపి నరేంద్ర మోడీ మతోన్మాద శక్తులతో కలిసి మతసామరస్యా దెబ్బతీసే పనిగా పెట్టుకోవడం మానుకోవాలని భారత రాజ్యాంగానికి కట్టుబడే అందరూ పని చేయాలని చాడ వెంకటరెడ్డి అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అందే స్వామి, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, నియోజక వర్గ సిపిఐ నాయకులు నాగెల్లి లక్ష్మారెడ్డి,అందే చిన్న స్వామి,తేరాల సత్య నారాయణ,హుస్నాబాద్ మండల సిపిఐ నాయకులు పిట్టల మెగిలయ్య,పూదరి రఘుపతి,ఇజ్జగిరి కిష్టయ్య,పోదిల కనకస్వామి, అయిలేని మల్లారెడ్డి,కాల్వల ఎల్లయ్య,బింగి సమ్మయ్య, పిట్టల బాలయ్య, బొయిని ఎల్లయ్య,దొంతరవేని రజిత,సిపిఐ నాయకురాల్లు రాయిళ్ళ శోభ,దొంతరవేని రాజవ్వ తదితరులు పాల్గొన్నాని మహాత్మ గాంధీ విగ్రహానికి పుల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అర్పించారు.



# మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి :

## అవొప మేడ్చల్ కమిటీ

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 03: దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఆర్యవైశ్య ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవొపా) రాష్ట్ర నాయకుడు కట్టా రవికుమార్, మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు పెంద్యాల నాగరాజు లు తెలిపారు. శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని కూకట్ పల్లి కెపిహెచ్ బి కాలనీ రోడ్ నెం.01లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆదిములం సతీష్ కుమార్, మొగుళ్లపల్లి వెంకటేశ్వర్లు, అమరవది రాఘవేందర్, దారం వెంకటేష్, పబ్బా శ్రావణ్ కుమార్, ఎల్లకొండ విజయ్ కుమార్ గుప్తా, గూడల పవన్ కుమార్, కే.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



మందమర్రి, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర) : స్థానిక రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియం సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కాంగ్రెస్,బీఆర్ఎస్,సీపీఐ పార్టీల నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. అలాగే క్యాతన్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి మున్సిపల్ అధికారులు,సిబ్బందితో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# చౌటకూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**- జాతిపిత ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: ఎంపీడీఓ కే. శంకర్**

చౌటకూర్ అక్టోబర్ 02 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కే. శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కే. శంకర్ మాట్లాడుతూ… దేశ స్వాతంత్ర్య పోరాటంలో అహింస, సత్యం అనే ఆయుధాలతో ప్రపంచానికే మార్గదర్శనం చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ కలలుగన్న 'గ్రామ స్వరాజ్యం' సాధనకు అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రత, సమాజంలో సేవా భావాన్ని పెంపొందించుకోవడమే గాంధీజీకి మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో




మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) పి. సువర్ణ, చౌటకూర్ సర్పంచ్ రామ్ రెడ్డి, స్థానిక బస్తీ దవాఖాన వైద్యాధికారి డాక్టర్ హరీష్, మండల పరిషత్ కార్యాలయ జూనియర్ సహాయకురాలు కే. శైలజ పాల్గొని నివాళులర్పించారు. అలాగే కంప్యూటర్ ఆపరేటర్లు వహీద్, యాదగిరి, కార్యాలయ అటెండర్ పురుషోత్తం (పురుషత్), పలువురు అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు మరియు పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామసభల్లో ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్ల ఏర్పాటుపై అవగాహన

చౌటకూర్ అక్టోబర్ 02 (విజన్ ఆంధ్ర):- మండలంలోని ఉప్పరగూడెం, వెండికోల్ తదితర గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలకు ఎంపీడీవో కె. శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులు, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు వంటి అంశాలపై గ్రామస్తులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ.. వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం ద్వారా భూగర్భ జలమట్టం పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అలాగే వ్యవసాయ భూముల్లో వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు ప్రతి పంటకు ఫామ్ పాండ్లు (వ్యవసాయ నీటి గుంతలు) ఏర్పాటు చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. వర్షపాతం తక్కువగా ఉన్న సమయంలో పంటలకు నీటి కొరత ఏర్పడకుండా ఫామ్ పాండ్లలో నిల్వ చేసిన నీరు ఉపయోగపడుతుందని వివరించారు. వర్షపు నీటిని సంరక్షించుకోవడం ద్వారా భవిష్యత్‌లో నీటి సమస్యలను కొంతవరకు అధిగమించవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లో వర్షపు నీటి



సంరక్షణ, పారిశుద్ధ్యం, కాలువల నిర్వహణ, గ్రామాభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. గ్రామసభల్లో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఉప్పరగూడెం సర్పంచ్ గొల్ల మల్లేశం, వెండికోల్ సర్పంచ్ మల్లారెడ్డి, ఉపసర్పంచ్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్‌రెడ్డి, మల్లేశం తదితరులు హాజరయ్యారు. గ్రామసభల్లో ప్రజలు తమ సమస్యలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

# ఓటు హక్కు పరిరక్షణకు పారదర్శకత అవసరం.అఖిలపక్షం నాయకుల డిమాండ్

భూపాలపల్లి అక్టోబర్ 02 (విజన్ ఆంధ్ర ) ఓటర్ జాబితా సవరణలు, ఫామ్-6లో జరిగిన మార్పులు, ఓటర్ డేటా నిర్వహణ తదితర అంశాలపై భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అఖిలపక్షం ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా నాయకులు ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ జాబితాలో ఉండేలా ఎన్నికల వ్యవస్థ పనిచేయాలని అన్నారు. ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల విషయంలో ప్రజలకు మరియు రాజకీయ పార్టీలకు స్పష్టమైన సమాచారం అందించాలని కోరారు. ఫామ్-6లో చేసిన మార్పులపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని, ఎన్నికల కమిషన్‌లోని ఇద్దరు కమిషనర్లు గత పది నెలల్లో పలు సందర్భాల్లో అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక పేర్కొందని అన్నారు. ఆ అభ్యంతరాలపై ఎన్నికల కమిషన్ వివరణ ప్రజలకు స్పష్టంగా అందించాలని డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ మాట్లాడుతూ, ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అభ్యంతరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత వ్యక్తులకు న్యాయం



జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

టీజేఎస్ నాయకుడు కిరణ్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే ఓటర్ డేటా నిర్వహణలో పూర్తి పారదర్శకత అవసరమని అన్నారు. ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8 ద్వారా జరిగే చేర్పులు, తొలగింపులు, సవరణలకు సంబంధించిన సమాచారాన్ని రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం అధికారికంగా ఫామ్-6ను కొత్త ఓటర్ల నమోదు కోసం, ఫామ్-7ను తొలగింపు/అభ్యంతరాల కోసం, ఫామ్-8ను సవరణలు మరియు చిరునామా మార్పుల కోసం ఉపయోగిస్తుందని పేర్కొంది. సీపీఎం నాయకుడు గుర్రం దేవేందర్ మాట్లాడుతూ, ఓటర్ జాబితా అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా, అనర్హులైన పేర్లను నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో ఎలాంటి అనుమానాలు లేకుండా అధికారులు అన్ని వివరాలను బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.

నాయకులు మాట్లాడుతూ, ఇటీవల ఓటర్ జాబితా సవరణలకు సంబంధించి ఎన్నికల కమిషన్ కూడా కొన్ని చర్యలు చేపట్టిందని, ముఖ్యంగా అర్హులైన కానీ జాబితాలో చోటు కోల్పోయిన ఓటర్లను తిరిగి చేర్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు వచ్చిన సమాచారాన్ని ప్రస్తావించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, పీసీసీ సభ్యుడు చల్లూరి మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుందర్, వెంకీ యాదవ్, పరమేశ్వరి, ప్రేమ్ కుమార్, కౌన్సిలర్లు పృధ్వి, స్వామి, సహదేవ్, అరుణ్ రావు, బౌద్ధ రాజేష్, శ్రీనివాస్, శారద, చల్ల రేణుక, జంబోజు పద్మ, ఆఫీస్ హైమద్, చీఫ్× నాయకులు సురేష్, రాజు, నాగరాజు, విజయభాస్కర్, అఖిల్, సాయి, రత్నాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పృధ్వి, చరణ్, శివ, సహదేవ్, శారద, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## మహాత్ముని సేవలు చిరస్మరణీయం

### –పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు చంద్రారెడ్డి

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 03: దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన జాతిపిత మహాత్మాగాంధీ సేవలు చిరస్మరణీయమని వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మహాత్ముని జయంతిని పురస్కరించుకుని బస్తీలోని కార్యాలయం వద్ద గాంధీజీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేస్తూ నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో. నేతలు ఆడెపు. ప్రభాకర్ పైళ్ళ శంకర్ రెడ్డి ,గజ్జెల వసంత రెడ్డి, మొగుళ్ళ కనక రెడ్డి, సామల నర్సీ రెడ్డి , కొంతం మహేందర్ రెడ్డి ,సులుగురు లక్ష్మారెడ్డి ,కొండూరు యాదగిరి, నలసాని బాల్ రెడ్డి,,గడ్డం వెంకట్ రెడ్డి, ఆసిరెడ్డి రంగారెడ్డి,గురం శంకర్ రెడ్డి,దాకూరి తిరుపతి రెడ్డి, గట్టాని . గోపాల్. బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బి 4వ ఫేజ్‌లో సమస్యలు పరిష్కరించాలని మహిళల వినతి

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 03: కేపీహెచ్‌బీ కాలనీ: కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లో స్థానిక మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొల్లా శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పాములు, వీధి కుక్కల బెడదతో భయాందోళనకు గురవుతున్నామని మహిళలు తెలిపారు. అదేవిధంగా నిత్యం డ్రైనేజీ పొంగిపొర్లడం, తాగునీటిలో మురుగు నీరు కలవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్‌తో పాటు సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించి తమను ఇబ్బందుల నుంచి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నరేంద్ర (అడ్వకేట్), పోలిబోయిన శ్రీనివాస్, పాదం సూర్యతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వెండికోలు గ్రామంలో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

చౌటకూర్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండలం వెండికోలు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అర్హత పొందిన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. పాత రేషన్ కార్డులకు ఆధునిక రూపం కల్పిస్తూ స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకురావడం వల్ల లబ్ధిదారులకు ప్రభుత్వ రేషన్, సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడంలో మరింత సౌకర్యం కలుగుతుందని కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లారెడ్డి, ఉప సర్పంచ్ భాస్కర్, గ్రామపంచాయతీ సెక్రెటరీ,మహిళలు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# సామాన్యుడికి షాక్ - తెలంగాణలో ఆటో ఛార్జీలు భారీగా పెంపు!

**- కనీస ఛార్జీ రూ.30**

**- అర్ధరాత్రి ప్రయాణం మరింత భారం**

తెలంగాణ స్టేట్ బ్యూరో,హైదరాబాద్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): తెలంగాణలో ఆటో ప్రయాణికులకు రవాణా శాఖ షాక్ ఇచ్చింది. ఆటో ఛార్జీలను భారీగా పెంచుతూ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన పెట్రోల్, గ్యాస్ ధరల నేపథ్యంలో డ్రైవర్ల డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్త ఉత్తర్వుల ప్రకారం.. ఇకపై ఆటో ఎక్కగానే మీటర్ రూ.30 నుండి స్టార్ట్ అవుతుంది. ఇది మొదటి 1.6 కిలోమీటర్లకు కనీస ఛార్జీ. ఆ తర్వాత ప్రతి కిలోమీటరుకు రూ.14 చొప్పున వసూలు చేయనున్నారు. అంతేకాదు, ట్రాఫిక్ లో ఆగితే లేదా ఎక్కడైనా వెయిటింగ్ లో ఉంటే నిమిషానికి 75 పైసలు అదనంగా చెల్లించాలి. రాత్రి 11 గంటల నుండి తెల్లవారుజామున 5 గంటల మధ్య ప్రయాణిస్తే సాధారణ ఛార్జీ కంటే ఒకటిన్నర రెట్లు ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. అంటే




రాత్రి ప్రయాణం ఇక మరింత ఖరీదు కానుంది. లగేజీ విషయంలో కూడా స్పష్టత ఇచ్చారు. చిన్న హ్యాండ్ బ్యాగ్, బ్రీఫ్ కేస్ కు ఛార్జీ లేదు, కానీ పెద్ద బ్యాగులు, ప్యాకేజీలకు ఒక్కోదానికి 50 పైసలు వసూలు చేస్తారు. ఒక్క ఆటోలో గరిష్ఠంగా 100 కిలోల లగేజీ వరకు అనుమతిస్తారు. ఈ కొత్త ఛార్జీలు తక్షణమే అమల్లోకి రానున్నట్లు రవాణా శాఖ స్పష్టం చేసింది.

# జాబ్ కార్డు కలిగి ఉన్న అర్హులు 125 రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలి

## - సిద్దిపేట సీఈవో రమేష్ పందిల్ల సర్పంచ్ తోడేటి రమేష్

సిద్దిపేట సీఈవో రమేష్ పందిల్ల సర్పంచ్ తోడేటి రమేష్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 2 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఈఓ రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వికసిత గ్రామపంచాయతీ ప్రణాళిక తయారీ గ్రామసభ నిర్వహించారు.జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు 125 రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో 375 రకాల పనులను నిర్వహించుకోవచ్చని తెలియజేశారు.ఎల్ నినో ప్రభావం ద్వారా రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా ఉంటుంది కాబట్టి ప్రతి నీటి బొట్టును వృథా చేయకుండా ఇంటింటికీ ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచించారు.గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత



నిర్వహించాలన్నారు. అనంతరం సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనుల ఎంపిక

## అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ : గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మధుసూదన్ నాయక్ అడ్డకల్ మండల కేంద్రంలో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అడ్డకల్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు హాజరై, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, జజ తదితరులతో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా గ్రామ సభలో గ్రామ ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలు, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు తదితర అంశాలపై చర్చించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రజల భాగస్వామ్యంతో గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు గ్రామ సభలు కీలక వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఎదీ+-=ాావీ-+ పథకం కింద గ్రామానికి అవసరమైన పనులను గుర్తించడం, వాటి ప్రాధాన్యతను నిర్ణయించడం, గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పనులను ఎంపిక చేయడం వంటి అంశాలపై గ్రామ సభలో చర్చించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల ప్రతిపాదనలు రూపొందించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అనంతరం మూసాపేట మండలం జనంపేట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు సర్పంచ్, ఉప సర్పంచ్, జజ, పంచాయతీ కార్యదర్శితో కలిసి అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ హాజరయ్యారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులు, ప్రజల ప్రాధాన్యతలు, స్థానికంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

జనంపేట గ్రామంలో కూడా ఎదీ+-=ావీ-+ పథకం కింద చేపట్టాల్సిన పనులను గ్రామ ప్రజల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని ఎంపిక చేసే అంశంపై గ్రామ సభలో చర్చ జరిగింది. గ్రామ సభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టే ప్రక్రియ కొనసాగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు చేపట్టిన నిరసన విజయవంతం



వనపర్తి జిల్లాలో జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయు) ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన జర్నలిస్టులు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయు) వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. మాధవరావు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిర్వహించిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్క జర్నలిస్టుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన హక్కులు, భద్రత, గుర్తింపు తదితర అంశాలపై సంఘం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. హక్కుల సాధన కోసం జర్నలిస్టులంతా ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. నిరసన కార్యక్రమానికి హాజరై తమ విలువైన సమయాన్ని కేటాయించిన జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి జర్నలిస్టులకు డి. మాధవరావు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే కార్యక్రమాలకు ఇదే విధమైన సహకారం అందించాలని ఆయన కోరారు. జర్నలిస్టుల ఐక్యతే తమ హక్కుల సాధనకు ప్రధాన బలమని, అందరి సహకారంతో సమస్యల పరిష్కారం కోసం సంఘం మరింత కృషి చేస్తుందని ఆయన తెలిపారు.



## గాంధీ జయంతి సందర్భంగా స్కౌట్స్ ఆధ్వర్యంలో ర్యాలీ

మెదక్ జిల్లా ప్రతినిధి విఠల్ గౌడ్ అక్టోబర్ 2, విజన్ ఆంధ్ర మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్--మెదక్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం మెదక్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌జీ మెదక్ జిల్లా జనరల్ సెక్రటరీ ఇప్ప రాజేందర్, జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ తలారి నాగరాజుతో పాటు జిల్లా స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సత్యం, అహింస, శాంతి మార్గాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. గాంధీజీ కలలుగన్న పరిశుభ్రమైన భారతదేశం కోసం 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణం, పరిసరాల పరిశుభ్రత, శ్రమదానంపై అవగాహన కల్పించారు. ర్యాలీ ద్వారా సమాజంలో స్వచ్ఛత, శాంతి, అహింస భావాలను పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా గాంధీ జయంతి



మహబూబ్‌నగర్ : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, సహనం, శాంతి, మానవతా విలువలు మానవాళికి ఎంతో అవసరమని అన్నారు. గాంధీజీ ఆశయాలను, విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ ఎ. నిర్మల, ఎ.ఓ సువర్ణరాజ్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయులు కలలు కన్న గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

### గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకల్లో డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి



నిజామాబాద్, అక్టోబర్02:( విజన్ ఆంధ్ర ) : మహనీయులు కలలు కన్న గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే. నగేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో లాల్ బహదూర్ శాస్త్రి, మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహాలకు ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్యం కోసం గాంధీజీ అహింస మార్గంలో 200 ఏళ్ల బ్రిటీష్ పాలనను ఎదిరించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చి దేశానికి జాతిపితగా ఎదిగడన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ, రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అనేక సంక్షేమ పథకాలతో దేశాన్ని ముందుకు తీసుకువెళ్లారని అన్నారు. నెహ్రూ బాటలోనే ఇందిరాగాంధీ ఇతర కాంగ్రెస్ ప్రధాన మంత్రులు దేశ అభివృద్ధి కోసం అనేక సంస్కరణలను చేపట్టారని కొనియాడారు. మళ్లీ దేశానికి పూర్వ వైభవం రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం, మహేష్ కుమార్ సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలు పేదల కోసం అమలు చేస్తున్నారని వెల్లడించారు. మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల సేవలు దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కూరగాయల ఉమారాణి,మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు,నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, శేఖర్ గౌడ్, రాజేంద్రప్రసాద్, రాంభూపాల్, అదే ప్రవీణ్,కొడపు శరత్, రామ్మూర్తి గోపి, గంగారెడ్డి, రాజ్ గగన్, గాధరి గోపి, ఎర్రం గంగాధర్, భక్తవత్సలం పుప్పాల రవి తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం మండల కేంద్రంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

**- గ్రామ స్వరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలి**

**- రాష్ట్ర యువజన సంఘాల కార్యదర్శి డా.ఏర్పుల శ్రీనివాస్,... యువజన నాయకుడు పుట్టి భాస్కర్, నీలం లత, నాగరాజు**



సంగారెడ్డి జిల్లా, జిన్నారం, అక్టోబర్ 02, (విజన్ ఆంధ్ర న్యూస్):

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిన్నారంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి యువజన సంఘాల సమితి నాయకులు, మహిళా సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర యువజన సంఘాల కార్యదర్శి దళితరత్న డా. ఏర్పుల శ్రీనివాస్, యువజన సంఘాల నాయకుడు పుట్టి భాస్కర్, మహిళా సంఘం నాయకురాలు నీలం లత, యువజన నాయకుడు నాగరాజు, దళిత సంఘం నాయకుడు జంగోని దుర్గయ్య వడ్ల జీతాచారి మాట్లాడుతూ....భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన పాత్రను స్మరించుకున్నారు.

బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు గాంధీజీ అహింసా మార్గాన్ని ఆయుధంగా చేసుకుని ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని తెలిపారు. సత్యం, అహింస, సామాజిక సమానత్వం, ప్రజల భాగస్వామ్యం వంటి విలువలను సమాజానికి అందించారని పేర్కొన్నారు. గాంధీజీ స్వాతంత్ర్య సాధనతో పాటు గ్రామాల అభివృద్ధికి, ప్రజల భాగస్వామ్యంతో కూడిన గ్రామ స్వరాజ్య స్థాపనకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన భావించారని అన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రత, సామాజిక సమానత్వం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువత, మహిళలు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని కోరారు.

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని వారు పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు, మహిళా సంఘం నాయకురాళ్లు, గ్రామ పెద్దలు, దళిత సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మలస్వామి, నీలం సత్యనారాయణ, వడ్ల జీతాచారి, నీలం వెంకటేష్, కృష్ణ, సీత రాజు యాదవ్, దర్గ వెంకటేష్,



# గాంధేయ మార్గం ఆదర్శం, అనుసరణీయం

**- జయంతి వేడుకల్లో మేయర్**

నిజామాబాద్, అక్టోబర్ 02 :(విజన్ ఆంధ్ర) గాంధేయ మార్గం అందరికి ఆదర్శం, అనుసరణీయమని నగర మేయర్ కూరగాయల ఉమారాణి అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్ లో గల మహాత్ముని విగ్రహానికి మేయర్ తో పాటు అదనపు కలెక్టర్ భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇరువురు జాతి నేతలు దేశానికి అందించిన సేవల గురించి కొనియాడారు. మహనీయులు చూపిన బాటలో పయనిస్తూ దేశాభ్యున్నతికి, సమాజ హితానికి పాటుపడాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ఆయా సంఘాల ప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు 12 ఏళ్లు

**- కేసీఆర్, రాజేందర్ రెడ్డి చిత్రపటాలకు బీఆర్ఎస్ శ్రేణుల పాలాభిషేకం**

**-కోయిలకొండ మండల కేంద్రంలో వేడుకలు**

**పేదింటి ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు వరం: బీఆర్ఎస్ నాయకులు**

కోయిలకొండ అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర) కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నేటితో విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కోయిలకొండ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్), మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చిత్రపటాలకు పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వేలాది కుటుంబాలకు ఆసరాగా నిలిచాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ బి. కృష్ణయ్య, మోదీపూర్ రవి, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య యాదవ్, గుమ్మడి రాజకుమార్, ఆశ్చర్య పూర్ సర్పంచ్ దేవరాం నాయక్, పానుగంటి నాగేష్ , భరత్, నరేష్, శివ, సాయిబన్న, రామ్ నాయక్, నరేష్, గోవర్ధన్ గౌడ్, బుచ్చన్న, హనుమంతు నాయక్, గణేష్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**- జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల**

నిజామాబాద్ అక్టోబర్02:( విజన్ ఆంధ్ర) : మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల తిలక్ గార్డెన్ చౌరస్తాలోని లాల్ బహదూర్ శాస్త్రి గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ.. దేశం కోసం లాల్ బహదూర్ శాస్త్రి గారు చేసిన సేవలు, ఆయన చూపిన నిజాయితీ, నిరాడంబరత, దేశభక్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. దేశ ప్రజల్లో ఐక్యతా భావాన్ని పెంపొందిస్తూ, దేశ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.

“జై జవాన్.. జై కిసాన్” అనే నినాదంతో దేశ రక్షణలో సైనికుల పాత్రను, దేశ ఆహార భద్రతలో రైతుల ప్రాధాన్యతను శాస్త్రి చాటి చెప్పారని గణేష్ బిగాల అన్నారు.

లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్,నగర అధ్యక్షులు సిర్ప రాజు,మాజీ నుడా చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, నాగారం సర్పంగ్,సుజిత్ సింగ్,జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల.

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల గాంధీ చౌక్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సహనం, సేవా మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు.

# గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని మహాత్ముడికి నివాళులు అర్పించిన ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర)సత్యం, శాంతి, అహింసా మార్గంలో పోరాడి దేశ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతిని పురస్కరించుకుని ఆదిలాబాద్‌లోని గాంధీ పార్క్‌లో ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ గార్లతో కలిసి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యము కోసం గాంధీజీ అందించిన సేవలు, అహింసా మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ , ప్రాజెక్ట్ డైరెక్టర్ సివిఎన్ రాజు,జిల్లా స్పోర్ట్స్ అధికారి దయానంద్ రెడ్డి,ఎం



ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం గాంధీ చౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతి సందర్భంగా జాతిపిత గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి

**-లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుక లు.... మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు,**

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర)జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, భారతరత్న, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లె పూల నర్సయ్య మాట్లాడుతూ, సత్యం, అహింస, సహనం, మానవత్వం, సామాజిక బాధ్యత వంటి మహోన్నత విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన మహాత్మా గాంధీ జీవితం యావత్ మానవాళికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అహింసను ఆయుధంగా, సత్యాన్ని మార్గంగా చేసుకుని కోట్లాది భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన మహనీయుడు గాంధీజీ అని పేర్కొన్నారు. అదేవిధంగా మాజీ ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ, 'జై జవాన్ -- జై కిసాన్' అనే నినాదంతో దేశ రక్షణలో సైనికుడి పాత్రను, దేశ ప్రగతిలో రైతు శ్రమను చాటిచెప్పిన గొప్ప నాయకుడని అన్నారు. నిజాయితీ, నిరాడంబరత, కర్తవ్యనిష్ఠ, దేశభక్తికి ప్రతిరూపంగా నిలిచిన శాస్త్రి జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రజల సంక్షేమం, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ



నిరంతరం కృషి చేస్తుందని మల్లెపూల నరసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి , మాజీ డీసీసీ సాజిద్ ఖాన్,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ ,ఓబీసీ విభాగం అధ్యక్షులు అంబకంటి అశోక్ ,జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇంచార్జ్ బెజ్జంకి అనిల్ , ఆదిలాబాద్ ఆఫీస్ ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా , ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు నాహిద్ , శ్రీలేఖ, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీలు బండి దేవిదాస్ చారి , మందాకిని, సెక్రటరీలు పురుషోత్తం రెడ్డి, సిరాజుద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, వార్డ్ ప్రెసిడెంట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మునిపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా సురేష్..

మునిపల్లి మండలం: అక్టోబర్ 02:(విజన్ ఆంధ్ర) : మునిపల్లి మండల ప్రెస్ క్లబ్ (అక్రిడేషన్, నాన్ అక్రిడేషన్) అధ్యక్షులుగా సురేష్ (మన తెలంగాణ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం బూదేరాలో ఏర్పాటుచేసిన మండల అక్రిడేషన్, నాన్-అక్రిడేషన్ విలేకరుల సమావేశంలో మండల కార్యవర్గం ఏర్పాటు అయింది. ప్రధాన కార్యదర్శి గా మొగులయ్య (క్యూ న్యూస్), కోశాధికారిగా నర్సింహులు (సిటీ ఛానల్), కార్యవర్గ సభ్యులుగా యాదయ్య (ప్రజా జ్యోతి), వై. సతీష్ (విజన్ ఆంధ్ర), నవీన్ (వాస్తవ తెలంగాణ), శ్రీనివాస్ (ఎన్ఎస్ ఛానల్), సలహాదారులుగా నరేష్ (బిగ్ టీవీ స్టాపర్), అంజయ్య (వార్త), మోహన్ (ప్రజాబలం స్టాపర్) లు ఎన్నికయ్యారు. ఈ సందర్భం గా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే మునిపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సురేష్, ప్రధాన కార్యదర్శి మొగులయ్య, నర్సింహులను శుక్రవారం ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి, వివిధ దినపత్రికల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు వచ్చి నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షు సురేష్, ప్రధాన కార్యదర్శి మొగులయ్య, నర్సింహుల వారు ఘనంగా సన్మానించినారు.

# మహాత్ముడి స్ఫూర్తితో సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం



**- తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు**

**- బాపూజీ స్మరణలో రక్తదాన శిబిరం**

హైదరాబాద్ అక్టోబర్02:( విజన్ ఆంధ్ర ) : మహాత్ముడి స్ఫూర్తితో సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తామని తెలంగాణ రక్షణ సేన నాయకులు అన్నారు. శుక్రవారం గాంధీ 157వ జయంతి సందర్భంగా బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నవీన్ ఆచారి, మాసన్నగారి బాలయ్య, కోల శ్రీనివాస్, వేముల భవాని, శివారెడ్డి, మనోజా గౌడ్, హలీమా తదితరులు పాల్గొన్నారు. బాపూజీ స్మరణలో పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కూకట్ పల్లి ఓమిని హాస్పిటల్స్ బ్లడ్ సెంటర్ నిర్వాహకులు రక్తం సేకరించారు. 45 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు.

# కార్మిక వాడల్లో పేరుకుపోయిన చెత్త

రామకృష్ణాపూర్ పట్టణం లోని భగత్ సింగ్ నగర్,గంగా నగర్,పోలీస్ స్టేషన్ వెనుక లైన్లో చెత్త పేరుకుపోయి కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. చెత్తను తరలించేందుకు రెండు ఏరియాలుగా విభజించిన క్రమంలో ఓ ఏరియాకు సంబంధించిన టెండర్ గడువు ముగిసి సుమారు నలభై రోజులు కావస్తుంది. అయితే అందుకు సంబంధించి టెండర్ యాజమాన్యం వేసినప్పటికీ టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ మాత్రం ఇప్పటికి ప్రారంభించకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి చెత్త తరలింపు పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

# రెండు డీఏ ల విడుదలపై హర్షం వ్యక్తం చేసిన ఉద్యోగ సంఘాలు

నిజామాబాద్ అక్టోబర్02:( విజన్ ఆంధ్ర ) : రెండు డీఏల విడుదల కోసం కేబినెట్ ఆమోదం పట్ల ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,టీజీఇ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్,టీజీఇ జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేని (ముజీబ్) కు ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవో ల సంఘశ జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన పెండింగ్ డీఏ ల విడుదల కోసం గురువారం క్యాబినెట్ లో రాష్ట్ర ప్రభుత్వం రెండు డీఏ లను విడుదల చేస్తూ తీర్మానం చేసేందుకు కృషి చేసిన, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు రేకులపల్లి భూపతి రెడ్డి, టీజీఇజేఏసీ రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ సెక్టర్ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేనీ (ముజీబ్) కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. మిగతా పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు, ప్రధానంగా పీఆర్ సీ రిపోర్టును తెప్పించుకొని 51% ఫిట్మెంట్ తో



నూతన పేస్కేళ్ళు అమలు చేయాలని, మిగిలిన పెండింగ్ డీఏ ల విడుదల చేయాలని, పెండింగ్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగ, పెన్షనర్లకు స్వాంతన చేకూర్చే విధంగా బిల్లులు అన్ని మంజూరు చేయాలని,సీపీ ఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం అమలు కోసం చర్యలు తీసుకోవాలని, హెల్త్ కార్డుల అమలులో తలెత్తుతున్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని సుమన్ కుమార్ కోరారు. ప్రభుత్వం మీద ఎలాంటి ఆర్థిక భారం పడని, ఆర్థికేతర సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించుటకు కృషిచేస్తారని ఆశిస్తున్నామ న్నారు.

ఉద్యోగ సంఘాల జేఏసీకి ఇచ్చిన హామీ మేరకు రెండు డీఏ లను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి టిఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన మరొకసారి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# జోయాలుక్కాస్ వరంగల్ షోరూమ్, 2026 అక్టోబర్ 2 నుండి 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో మెరిసిపోనుంది.

హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 ( విజన్ ఆంధ్ర ): జోయాలుక్కాస్, ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్ వరంగల్‌లోని విజయ టాకీస్ ఎదురుగా ఉన్న తమ షోరూమ్‌లో అక్టోబర్ 2, 2026 నుండి 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో తెలంగాణను మెరిపించడానికి సిద్ధమైంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన, వజ్రాభరణాలలో నైపుణ్యం, సొబగులు, సరికొత్త ఆవిష్కరణల అపురూప వేడుకను అందిస్తుంది. పెళ్లిళ్లకు వాడే అద్భుతమైన నగల సెట్ల నుండి నిత్యం ధరించే ఆధునిక ఆభరణాల వరకు, ఈ షోలో కాలాతీతమైన సంప్రదాయం, ఆధునికత కలగలిసిన ఆభరణాలు లభ్యమవుతాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఈ షో జరిగే పరిమిత కాలం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.

జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ మరియు ఎండీ అయిన డాక్టర్ జోయ్ అలుక్కాస్ ఇలా అన్నారు:

"బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేది వజ్రాల శాశ్వతమైన ఆకర్షణకు మరియు ఆభరణాల రూపకల్పనలో మా పరిపూర్ణతకు నివాళి. తెలంగాణ మా ప్రయాణంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, మరియు పండుగల సమయంలో జరిగే ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, ప్రత్యేకత మరియు అత్యుత్తమ కళాత్మకతను ప్రతిబింబించే డిజైన్లను కనుగొనడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది."



ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రదర్శన సమయంలో 1 లక్ష రూపాయలు మరియు అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలు కొనుగోలు చేసిన ప్రతి వినియోగదారుడికి ఒక ఉచిత బంగారు నాణెం లభిస్తుంది. ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును జోడిస్తుంది.అత్యంత ప్రత్యేకంగా నిర్వహించబడుతున్న 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' తెలంగాణలోని వరంగల్, విజయ టాకీస్ ఎదురుగా ఉన్న షోరూమ్‌లో 2026 అక్టోబర్ 18 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. సందర్శకులను వజ్రాల అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించడానికి ఆహ్వానిస్తున్నాము, ఇక్కడ ప్రతి ముక్క విలాసం, ప్రేమ మరియు కాలాతీతమైన ఆకర్షణ కథను చెబుతుంది.

# గాంధీజీ సేవలు చిరస్మరణీయం

**- అచ్చంపేట పబ్లిక్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**

అచ్చంపేట అక్టోబర్ 2, (విజన్ ఆంధ్ర) : జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను అచ్చంపేట పబ్లిక్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పబ్లిక్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వారి చిత్రపటాలకు క్లబ్ అధ్యక్షుడు అంగిరేకుల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి కానోజ్ మనోహర్ ప్రసాద్‌తో పాటు కార్యవర్గ సభ్యులు, సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గాంధీజీ అహింస, సత్యాగ్రహ మార్గంలో దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాన్ని, లాల్‌బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. వారి ఆశయాలను నేటి తరానికి ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్ను శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు



కందికొండ శ్రీధర్, కోశాధికారి మందుల దశరథం, కార్యవర్గ సభ్యులు, గౌరవ సభ్యులు కేతేపల్లి వెంకటేష్, లింగం శ్రీనివాసులు, బాణాల శ్రీనివాసులు, బాణాల సతీష్, ఆకుల సతీష్, కానుగుల రవి, తీగల వెంకటేష్, సభ్యులు కానోజ్ అశోక్ ప్రసాద్, రామనాథం, గిరి, బేల్లీ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటి మంత్రి ఆదేశాలను తిరస్కరిస్తున్న స్థానిక సర్పంచ్..?




మహాదేవపూర్ అక్టోబర్ 02 (విజన్ ఆంధ్ర) : కాళేశ్వరం నూతన బస్టాండ్ నిర్మాణం రాజకీయ నాయకుల లో వ్యాపారవేత్తల్లో బడా నాయకులో ఒక్క కీలు బొమ్మగా మరి కొట్టుమిట్టాడుతుందని తెలుస్తుంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండల్ కాళేశ్వర గ్రామంలో నూతన బస్టాండ్ నిర్మాణం కోసం బడా నాయకులు వ్యాపారవేత్తలు ఐటి మినిస్టర్ తో సంభాషించినట్టు స్థానికుల నుండి సమాచారం వెల్లవేత్తుతుంది కానీ బడుగు బలహీన వర్గాల కోసం నూతన బస్టాండ్ నిర్మాణాన్ని129 సర్వే నెంబర్ లోని ఫారెస్ట్ ప్రభుత్వ భూమిలో నిర్మించాలని సెప్టెంబర్ 27వ తారీకు తేదీ ఖరారు చేసి పనులు స్టార్ట్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు సంబంధిత అధికారులు స్థానిక సర్పంచిని

### బడ నాయకులు వ్యాపారవేత్తల బోధనల వల్ల మాట మారుస్తారా..? ఐటీ మినిస్టర్..?

ఆశ్రయించినట్లు. సర్పంచ్ నిర్లక్ష్యం వహించినట్లు అధికారం నుండి సమాచారం రాష్ట్ర ఐటీ మినిస్టర్ ఆదేశాలను స్థానిక సర్పంచి విమర్శించడంలో ఆంతర్యం ఏమేమిటో..? దళితులు నిరుపేదలు పేదవర్గాలు బాగుపడతారానా..? వారికి ఉపాధి దొరుకుతుందానా..? అనె విషయం పై ఆరోపనలు స్థానికుల్లో చెలరేగుతుంది

బడ నాయకులు వ్యాపారవేత్తల బోధన వల్ల మాట మారుస్తారా..? ఐటీ మినిస్టర్..

హనుమాన్ నగర్ ఫారెస్ట్ ప్రభుత్వ భూమిలో నూతన బస్టాండ్ నిర్మించి కాళేశ్వరం అభివృద్ధి కోసం నిరుపేదల భవిష్యత్తు కోసం తీసుకున్న నిర్ణయాన్ని బడా వ్యాపారుల బడా నాయకులు రాజకీయల వల్ల మాటలకు ఐటి మినిస్టర్ మాట మారుస్తారా అన్న ప్రశ్న కాళేశ్వరం గ్రామ ప్రజల్లో స్థానికుల్లో టెన్షన్ వాతావరణన్ని కలిగిస్తుంది

స్థానిక కార్యదర్శిని సంప్రదించగా..!

నూతన బస్టాండ్ నిర్మాణంపై ఎలాంటి ఇన్ఫర్మేషన్ రాలేదు ఏ అధికారి కూడా కాళేశ్వరం గ్రామపంచాయతీ గాని నా దృష్టికి గాని తీసుకుని రాలేదు నూతన బస్టాండ్ నిర్మాణం ఐటి మినిస్టర్ సెప్టెంబర్ 27 తారీకు ప్రారంభం కావాలని చెప్పిన మాట వాస్తవమే కానీ నాకు సంబంధిత అధికారులు సంప్రదిస్తే నా డ్యూటీ సక్రమంగా నిర్వహిస్తానని ఫోన్ కాల్ లో సమాధానం ఇచ్చారు..

# ఫొటోగ్రఫీ అవార్డుల రారాజు! పంతకాని రాజు!

**- జాతీయ ఖ్యాతితో మహాదేవపూర్ కీర్తి పతాక ఎగరవేసిన పంతకాని రాజు**

**- పంతకాని రాజుకు నేషనల్ ఫొటోగ్రఫీ బెస్ట్ ఎక్సలెన్స్ అవార్డు!**



మహాదేవపూర్ అక్టోబర్ 02 (విజన్ ఆంధ్ర) : మహాదేవపూర్ ముద్దుబిడ్డ ఫొటోగ్రాఫర్ పంతకాని రాజుకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక బెస్ట్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఏపీ స్టేట్ క్రియేటివిటీ ఢ కల్చర్ కమిషన్ సౌజన్యంతో, ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా (పి ఏ ఐ) చైర్మన్ తమ్మా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, స్వాతంత్ర్య దినోత్సవం-2026 సందర్భంగా "జాతీయ జెండా" అనే అంశంపై నిర్వహించిన జాతీయ ఫొటోగ్రఫీ కాంటెస్ట్‌లో ఈ పురస్కారం లభించడం విశేషం. గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, వికాస్ భవన్‌లో ఈ రోజు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ తమ్మా శ్రీనివాస్ రెడ్డి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధర రావు, ఏపీ స్టేట్ క్రియేటివిటీ ఢ కల్చర్ కమిషన్ సీఈఓ మల్లికార్జున రావు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, ఏఎన్‌యూ రెక్టార్ ప్రొఫెసర్ రామినేని శివరామ ప్రసాద్ సమక్షంలో ఈ అవార్డును అందజేసి ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా లెవెల్ ఫొటోగ్రఫీ లో అవార్డుల పంట పండిస్తున్న పంతకాని రాజు మహాదేవపూర్ సౌభాగ్యంగా పలువురు గ్రామస్థులు సామాజిక మాధ్యమాల ద్వారా అభినందనలు తెలిపారు..

# అధికారుల నిర్లక్ష్యం..

## కార్మికులకు వరం

మందమర్రి, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర) : స్థానిక క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఒప్పంద పద్ధతిన పని చేస్తున్న కొందరు కార్మికులు విధుల్లో క్రమశిక్షణ రహిత్యంగా వ్యవహరిస్తూ పై ఉ ద్యోగులపై ఒత్తిడి తెస్తున్నారు. బాధ్యత యుతంగా విధులు నిర్వహించాల్సిన కార్మికులు తప్పుడు మార్గంలో తప్పడ డుగులు వేస్తున్నారు. గడిచిన రెండు నెలల క్రితం చెత్త ట్రాలీలను నడుపుతున్న కొందరు ఒప్పంద కార్మికులు చెత్త సేకరణ ట్రాలీలో పోసే పెట్రోల్ ప్లాస్టిక్ కూల్ డ్రింక్ బాటిళ్లలో నింపుకుంటూ తమ వాహనాలలో వాడుకుంటున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారాన్ని పసికట్టిన జవాన్ (సూపర్ వైజర్) సానిటరీ ఇన్స్పెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా కార్మికులను హెచ్చరించినట్లు తెలుస్తుంది. కాగా ఇదే విషయంపై విజన్ ఆంధ్ర ప్రతినిధి సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ ను వివరణ కోరగా రెండు నెలల క్రితం చెత్త ట్రాలీలో కూల్ డ్రింక్ ప్లాస్టిక్ బాటిల్లో పెట్రోల్ లభించింది వాస్తవమేనని చెప్పారు. ఒప్పంద కార్మికులు చేస్తున్న తప్పులను గమనిస్తున్న కారణంగా తమపై ఒత్తిడి తెస్తూ,తప్పుడు ప్రచారం చేస్తున్నారని సునీల్ పేర్కొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

లింగాపూర్ అక్టోబర్ 2(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండలంలోని చిన్నదంపూర్ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆదివాసీ సంఘం నాయకులు మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాలాలు వేసి నివాళు ర్పించారు.అహింస మార్గంలో గాంధీజీ చూపిన స్ఫూర్తి తో నడవాలని ఆదివాసీ సంఘాల నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమం లోగ్రామ పటేల్, సలాం,జాకెష్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మెస్రం, నగేష్, గ్రామ పంచాయతీ కారోబారి,ఆత్రం, విషంరావ్, పెందూర్, విజయ లక్ష్మి,తొడసం, అనుసయ,సలాం,పుల్లాబాయి,గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా నూతన కమిటీ ఏర్పాటు

**అన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయుల సంక్షేమమే PRGTA ప్రధాన ధ్యేయం**

నిజామాబాద్ అక్టోబర్02:( విజన్ ఆంధ్ర) : ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్ (PRGTA) ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలోని మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ గురుకుల సొసైటీలకు చెందిన ఉపాధ్యాయులతో జిల్లా కమిటీ నిర్మాణ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని యాజమాన్య గురుకుల ఉ పాధ్యాయుల సమస్యలు, హక్కులు, సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా 30 మంది సభ్యులతో ా=+ూా నిజామాబాద్ జిల్లా నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. నూతన కమిటీకి అధ్యక్షులుగా ఏ. సూర్యకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఎం. పాపయ్య ,ఉపాధ్యక్షులుగా బి. హనుమన్లు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎన్. శ్రీనివాస్,కార్యదర్శిగా బి నర్సయ్య లు ఎన్నికయ్యారు. ఇతర సభ్యులను కార్యవర్గ సభ్యులుగా



ఎన్నుకున్నారు.అన్ని యాజమాన్య గురుకులఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం.ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లాలోని అన్ని యాజమాన్య గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. వివిధ గురుకుల సొసైటీల ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ, వారి హక్కులు, సంక్షేమం మరియు సమస్యల పరిష్కారం కోసం ా=+ూా ఆధ్వర్యంలో నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు.ప్రధాన డిమాండ్ల సాధనకు నిరంతర పోరాటంఈ సమావేశంలో ా=+ూా రాష్ట్ర అధ్యక్షులు వేమిరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం PRGTA నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

గురుకుల వ్యవస్థలో పరిపాలనా సమన్వయం మరింత మెరుగుపడేందుకు ఉమ్మడి గురుకులాల కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు, 010 పద్దు ద్వారా జీతాల చెల్లింపు, గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల జారీ, కేర్‌టేకర్ల నియామకం, గురుకుల ఉపాధ్యాయుల ఆత్మగౌరవం మరియు సాధికారత వంటి ప్రధాన అంశాలపై సంఘం తన కార్యాచరణను కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.

మరింత బలోపేతంగా PRGTA కార్యకలాపాలు జిల్లా నూతన కమిటీ ఏర్పాటుతో జిల్లాలోని అన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ, వారి సమస్యలను సమర్థవంతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు PRGTA మరింత బలోపేతంగా పనిచేస్తుందని రాష్ట్ర నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలోPRGTA రాష్ట్ర నాయకులు గుర్రం రమేష్ గౌడ్, డాక్టర్ నిర్మలానందం, ఎం. గంగాధర్, ఉప్పు అశోక్, సంజీవరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోయిలకొండలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**-గాంధీజీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు**

**-ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపు**




కోయిలకొండ (న్యూస్ విజన్ ఆంధ్ర ): కోయిలకొండ మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు గాంధీజీ, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటాలు, ఆయన అందించిన అహింసా సిద్ధాంతం ప్రపంచానికే మార్గదర్శకమని కొనియాడారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ పునికిపుచ్చుకొని ఆయన చూపిన సత్యం, అహింస మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా హనుమాన్ గడ్డ తాండాలో గ్రామసభ

కోయిలకొండ అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర )మండల పరిధిలోని హనుమాన్ గడ్డ తాండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ విస్లావత్ మాణిక్యమ్మ అధ్యక్షతన ఘనంగా గ్రామసభ నిర్వహించారు.?ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, ఉపాధి హామీ పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ఇందులో భాగంగా (విబిజి రామ్జి) పథకం కింద చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులను గుర్తించి, వాటికి సంబంధించిన ప్రతిపాదనలను (ప్రపోజల్స్) ఆమోదించారు.?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి. రాజు, పంచాయతీ కార్యదర్శి రఘురామ రెడ్డి, మాజీ సర్పంచ్ మరియు మాజీ ఎంపీటీసీ వి. మహేందర్, వార్డు సభ్యులు, గ్రామ స్థాయి అధికారులు, ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవరాత్రి వైదిక పూజలు పూర్తి

## –దుర్గా భవానీ మాత షెడ్డు పనుల ప్రారంభం

కోయిలకొండ అక్టోంబర్ 2 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలో దేవి నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన వైదిక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిసాయి. వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల జయజయధ్వనుల నడుమ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దుర్గా భవానీ మాత మండప సమీపంలో షెడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు కలిసి ఈ పనులను శోభా యమానంగా ప్రారంభించారు. రాబోయే దుర్గాభవానీ నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తాదులందరికీ సౌకర్యంగా ఉండేలా ఈ నిర్మాణం చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులందరూ అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు కోరారు.



# జర్నలిస్టుల హక్కుల సాధనకు చేపట్టిన నిరసన విజయవంతం

వనపర్తి జిల్లాలో జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయు) ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన జర్నలిస్టులు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయు) వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. మాధవరావు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిర్వహించిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్క జర్నలిస్టుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన హక్కులు, భద్రత, గుర్తింపు తదితర అంశాలపై సంఘం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. హక్కుల సాధన కోసం జర్నలిస్టులంతా ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

నిరసన కార్యక్రమానికి హాజరై తమ విలువైన సమయాన్ని కేటాయించిన జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి జర్నలిస్టులకు డి. మాధవరావు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే కార్యక్రమాలకు ఇదే విధమైన సహకారం అందించాలని ఆయన కోరారు. జర్నలిస్టుల ఐక్యతే తమ హక్కుల సాధనకు ప్రధాన బలమని, అందరి సహకారంతో సమస్యల పరిష్కారం కోసం సంఘం మరింత కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

# లింగంపల్లిలో గ్రామసభ

**- వీబీ-జీ రామ్ జీ పై అవగాహన**

**-జలసిరి, ఉపాధి పనులపై కమిషనర్ దివ్య దేవరాజన్ దిశానిర్దేశం**

తెలంగాణ స్టేట్ బ్యూరో,ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 2, విజన్ ఆంధ్ర : మంచాల మండలం లింగంపల్లి గ్రామంలో శుక్రవారం వికసిత్ భారత్ గ్రామీణ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామసభ ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ హాజరై మాట్లాడారు. కరువు ముంచుకొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని, బోర్ వెల్ రిపేర్లు, ఫామ్ పాండ్స్ (ఊట కుంటలు), పంట పొలాలకు రోడ్లు వంటి పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి రైతు తన పొలంలో ఒక ఊట కుంట తవ్వించుకోవాలని, దీని ద్వారా ఉపాధి హామీ కింద ప్రతి ఒక్కరికి




దినసరి కూలీ కూడా లభిస్తుందని తెలిపారు. ప్రస్తుతం గుర్తించిన పనులను కలెక్టర్ మంజూరు చేస్తారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్మయి, డిఆర్డిఏ పిడి శ్రీలత, అదనపు డిఆర్డిఓ సుభాషిని, జిల్లా పరిషత్ సీఈవో సిహెచ్. కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, ఏపిడి శేషు కుమార్, మంచాల ఎంపిడిఓ జి. వసంతలక్ష్మి, ఏపిఓ కె. వీరాంజనేయులు, మండల స్థాయి అధికారులు, లింగంపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల సమస్యలపై వినతి..!

**ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**

సంగారెడ్డి : డెస్క్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 02 : గాంధీ జయంతి సందర్భంగా జాతీయ జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. మీడియా రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా విధాన సిఫారసులు చేసేందుకు సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, మీడియా సిబ్బంది, వార్తా సంస్థలను దాడులు, బెదిరింపులు, అణచివేత నుంచి రక్షించేందుకు ప్రత్యేక కేంద్ర చట్టం తీసుకురావాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన 1955, 1958 చట్టాల నిబంధనలను పునరుద్ధరించి ఉద్యోగ భద్రత, పని గంటల పరిమితి, వివాదాల పరిష్కారం, ఉద్యోగం నుంచి తొలగించినప్పుడు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ఉద్యోగులకు పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు అందించేందుకు కొత్త వేతన బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, సంగారెడ్డి జిల్లాలోనూ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు స్థలం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు ఆరోగ్య సేవలను



పునరుద్ధరించి, తక్షణమే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అక్రిడిటేషన్ కార్డులు అందని అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులు జారీ చేయాలని ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు.

జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వాలు స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నాయకుడు జోగిపేట యాదగిరి, వెంకటరెడ్డి,

సంఘం జిల్లా కోశాధికారి అన్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, శ్రీనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విల్సన్, ఉలవల రాజు, అంజయ్య,

జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి, సుమన్,

చిన్న మధ్యతరహా పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు సిద్ధిక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చవాన్, కోశాధికారి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు నజీర్, సీనియర్ జర్నలిస్టు మధుసూదనాచారి,

రథసారథి సీఈవో సంతోష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు విజయరాజు, పరంజ్యోతి, నాగరాజుగౌడ్,

ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, ఇతర నేతలు పవన్ ,సంతోష్, సత్యం, సాక్ష్యం శ్రీనివాస్, నవీన్, పటాన్చెరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పత్తి నరసింహ ప్రధాన కార్యదర్శి యాదగిరి, బొల్లారం నాయుడు, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టీ.జీ.ఎస్.ఆర్టీసీ నిజామాబాద్ రీజియన్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**- జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని టీ.జీ. ఎస్. ఆర్టీసీ**

నిజామాబాద్ అక్టోబర్02:( విజన్ ఆంధ్ర ): నిజామాబాద్ రీజియన్ కార్యాలయంలో శుక్రవారం 157 వ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు ఉద్యోగులు గాంధీజీ జీవితం, ఆయన పాటించిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి సిద్ధాంతాల గురించి ప్రసంగించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీజీ పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అహింసా మార్గంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన గాంధీజీ సేవలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని రీజియన్ మేనేజర్ (=వీ) గారి ఆధ్వర్యంలో నిర్వహించగా, రీజియన్ కార్యాలయ ౹ూా పద్మజ ,ూ/ా తుల్యానాయక్ , రీజియన్ కార్యాలయంలో సూపర్వైజర్లు, లైసన్ ఆఫీస్, ఆఫీస్ ఉద్యోగులు, సెక్యూరిటీ వారు, అవుట్సోర్సింగ్ వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రోడ్డుపై వాహనాల పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు

కూకట్‌పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 03 : వివేకానంద నగర్ చౌరస్తా నుంచి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వరకు రహదారిపై వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న పార్కింగ్ చేసిన కార్లు, ఆటోలు, షెడ్లను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ పరిశీలించి తొలగింపజేశారు. రహదారిపై రాకపోకలు సాఫీగా సాగేందుకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రహదారిపై ఎవరూ వాహనాలను పార్కింగ్ చేయరాదని, నిబంధనలు ఉల్లంఘించి రోడ్డుపై వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివేకానంద నగర్ నుంచి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వరకు ఉన్న షాపింగ్ మాల్స్, దుకాణాల యజమానులు రహదారిపై వాహనాలను నిలపకుండా సహకరించాలని సూచించారు. ట్రాఫిక్ ఎస్ఐ ఫిలిప్స్, సిబ్బందితో కలిసి రహదారిని పరిశీలించి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, ఎన్. చంద్రకాంతరావు, జి. నర్సింగ్ రావు, లక్ష్మీనారాయణ, శ్రీధర్, సూర్యనారాయణ, జి. ప్రసాద్, జె. పురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కాటారంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

కాటారం డివిజన్ ప్రతినిధి, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెప్పల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి సత్యాగ్రహం, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహింసాయుత పోరాటాన్ని నడిపారని గుర్తు చేశారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావడం లేదు

**–టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు**

**- సమస్యల పరిష్కారం కోసం కూకట్ పల్లిలో ఆందోళన చేపట్టిన జర్నలిస్టులు**

**- మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 03: ప్రభుత్వాలు మారుతున్న ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కేపిహెచ్ బి కాలనీ రోడ్డు నంబర్ 1లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులుహో శాంతియుత ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎంఏ.కరీమ్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రంజిత్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనకు కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జర్నలిస్టులు తమ సమస్యలు పరిష్కరించాలని గాంధీ



జయంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన మూడేళ్ల కాలంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం చర్యలు తీసుకోకపోవడం అత్యంత ఆందోళన కలిగిస్తుందన్నారు. జర్నలిస్టు కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం జర్నలిస్టులు ఆందోళన బాట పట్టక తప్పని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. అదేవిధంగా ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి నోచు కోవడం లేదని ఆరోపించారు. వేతన బోర్డు, జర్నలిస్టుల రక్షణ చట్టాలను ఏర్పాటు చేయాలన్న తదితర డిమాండ్ల తో ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అనంతరం కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎంఏ. కరీమ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టులహో ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆరోపించారు. జర్నలిస్టు కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వాలు చేస్తున్న ప్రకటనలు నీటిమీద రాతలు గానే మిగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించగా తప్పడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తోట్ల పరమేశ్, నవీన్ రెడ్డి, గంగరాజు, హరిబాబు, శశిధర్, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గింజుపల్లి వేణు మాధవ్, జయకుమార్, కావూరి ప్రవీణ్, సముద్రాలు కిరణ్, రాము సామల, విద్యాసాగర్ రెడ్డి, బంటు ప్రవీణ్, హరికృష్ణ, చాటమోని రాము, మారుతి సాగర్, రాజు, రాకేష్, ఆనంద్, పంతం వెంకటేష్, రాజు, శ్రావణ్, భాస్కర్, నాగేశ్వర్ రావు, అనిల్ యాదవ్, రామ్ రెడ్డి, ఉపేందర్, చంద్రకాంత్ రెడ్డి స్థానిక జర్నలిస్టు లు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండలో వరుస చోరీలు కలకలం

## – ఒకేరోజు మూడు కేసులు నమోదు!

తెలంగాణ స్టేట్ బ్యూరో,విజన్ ఆంధ్ర - వెల్దండ, అక్టోబర్ 02:

వెల్దండ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలు కలకలం రేపుతున్నాయి. ఒక్కరోజులోనే మూడు వేర్వేరు కేసులు నమోదు కావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

యూపీ పనివాడే దొంగ? 50 వేలు, బంగారంతో పరార్!

మొదటి ఘటన గాజులోని భావి తండాలో జరిగింది. బాధితుడు వద్యావత్ దేవేందర్ 15 రోజుల క్రితం రవి అనే వ్యక్తి ద్వారా ఉత్తరప్రదేశ్ కు చెందిన హేమంత్ అనే వ్యక్తిని పొలం పనికి పెట్టుకున్నాడు. నిన్న సాయంత్రం దేవేందర్ దంపతులు కల్వకుర్తిలో బంధువుల ఇంటికి వెళ్లి ఈరోజు ఉదయం తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి బీరువా తెరిచి ఉంది. అందులో ఉన్న 50 వేల నగదు, 5 గ్రాముల బంగారు కమ్మలు మాయమయ్యాయి. ఇంట్లో పని చేస్తున్న హేమంత్ కూడా కనిపించకపోవడంతో అతడే కిటికీ ద్వారా లోపలికి చొరబడి చోరీ చేసి పారిపోయాడని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నారు.

తాళం మర్చిపోతే బైక్ మాయం!

రెండో ఘటన రాగాయపల్లిలో జరిగింది. బండ బ్రహ్మానందరెడ్డి తన ఫ్యాషన్ ప్రో బైక్ (టూా22ూజీ4570) పై పొలం నుండి వచ్చి ఇంటి ముందు ఆపి, తాళాలు బండికే మర్చిపోయి ఇంట్లోకి వెళ్లిపోయాడు. ఈ అజాగ్రత్తే అదనుగా భావించిన గుర్తు తెలియని దుండగులు రాత్రికి రాత్రే బైక్ ఎత్తుకెళ్లారు. ఉదయం లేచి చూసేసరికి బైక్ లేకపోవడంతో లబోదిబోమన్న బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

34 ఏళ్ల మహిళ అదృశ్యం - కుటుంబంలో ఆందోళన

మూడో ఘటన చదురువల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలే విష్ణు చెల్లెలు కవిత (34) మతిస్థిమితం సరిగా లేక కొంతకాలంగా ఇంటి దగ్గరే ఉంటోంది. రోజూ ఊరిలో తిరిగి తిరిగి ఇంటికి వచ్చే ఆమె, నిన్న ఉదయం 5 గంటలకు ఇంటి నుండి వెళ్లి ఇప్పటి వరకు తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఉమెన్ మిస్సింగ్ కేసుగా నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

ఒకేరోజు మూడు కేసులు నమోదు కావడంతో వెల్దండ మండలంలో చర్చనీయాంశంగా మారింది.